https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారథ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 17 సంచిక : 280 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ గురువారం, ఆగస్టు,6, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

## అయ్యో పాపం..అని మానవత్వంతో ముందుకెళ్తే..!

# సైబర్ నేరగాల ఉచ్చులోకి..!!

-సైబర్ నేరగాల ఉచ్చులో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకున్న పలువురు ఉదాంతాలు...

-పాల్గొన్న జిల్లా కలెక్టర్,ఎస్పీ, తదితరులు... -నారాయణపేటలో ఆకట్టుకున్న సైబర్ అవగాహన సదస్సు...





నారాయణపేట,(డీకే చాటింపు): సైబర్ నేరాల్లో తాము చిక్కుకొని మోసపోయిన ఉదంతాలను పలువురు తమ అనుభవాలను సైబర్ అవగాహన సదస్సులో వివరించి ఆకట్టుకున్నారు. "అయ్యో పాపం..అని మానవత్వంతో ముందుకెళ్తే..!అందుకు ఎదుటివారి(సైబర్ నేరగాల) నుంచి మోసపోవాల్సి వచ్చిందని పలువురు పేర్కొన్నారు."సురక్ష కా తిరంగా-సైబర్ జాగృత్ దివస్"సందర్భంగా జిల్లా పోలీసు శాఖ డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ (డి4జ)ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన భారీ సైబర్ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సి. హెచ్.ప్రియాంక, ఎస్పీ వినీత్ పాల్గొని పలు అంశాలను వివరించారు. అలాగే ఈ సైబర్ అవగాహన సదస్సులో పాల్గొన్న పలువురు తాము సైబర్ ఉచ్చులో ఏ విధంగా పడిన విషయాలను వివరించారు. నారాయణపేట మండలం బోయిన్ పల్లి తాండ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ..తాము హైదరాబాదులో రైల్వే స్టేషన్లో ఉండగా ఒక యువతి వచ్చి తన భర్తతో మాట్లాడాలని తన ఫోన్ తీసుకున్నట్లు తెలిపారు.దాదాపు15 నిమిషాల పాటు మాట్లాడిన తర్వాత తిరిగి ఫోన్ ఇచ్చి వెళ్లారని..ఆ తర్వాత నేను ఫోన్ చూసుకుంటే నా అకౌంట్ నుంచి రూ.9,500 డ్రా అయినట్లు తెలిసిందని తెలిపారు.అయ్యో మహిళా అడిగిందని ఫోన్ ఇవ్వడమే నేను చేసిన పెద్ద తప్పని.. సైబర్ నేరాల్లో ఇది కూడా ఎత్తుగడ అని ఆయన సభాముఖంగా వెల్లడించి అందర్నీ ఆకట్టుకున్నారు. అయ్యో పాపం అనుకుంటే మన జేబులు ఖాళీ అవుతున్నట్లు సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. ఎవరు కూడా గుర్తు తెలియని వారికి ఫోన్లు ఇవ్వద్దని ఈ సందర్భంగా ఆయన సభాముఖంగా సూచించారు.బోయిన్ పల్లి తాండ గ్రామానికి ఇటీవల గుర్తు తెలియని కొందరు వచ్చి తక్కువ ధరకు బంగారం ఇస్తామని గిరిజనులకు ఆశ చూపించారని..ఆ సమయంలో నేను గ్రామంలో ఉండడంతో వారు నా దగ్గరికి వచ్చి చూపించారని తెలిపారు.అయితే నారాయణపేటలో ఆ బంగారాన్ని చూపించాలని వారికి సూచించాను.అలాగే బంగారం విక్రయించే వారిని గ్రామపంచాయతీ కార్యాలయానికి తీసుకురావాల్సిందిగా గ్రామ ప్రజలకు సూచించాను.వారు వెళ్లి ఇదే విషయంపై చెప్తే వెంటనే ఆ గుర్తు తెలియని వారు గ్రామం నుంచి వాహనంపై పారిపోయినట్లు ఆయన తెలిపారు.ఇది కూడా సైబర్ మోసం అని ఆయన తెలిపారు.నారాయణపేట పట్టణానికి చెందిన ఒక విద్యావేత్త తమ ఫోనును ఇతరులకు ఇవ్వగా రూ.50, 000 డ్రా అయినట్లు వెల్లడించారు.మానవత్వంతో నేను గుర్తు తెలియని వారికి ఫోన్ ఇవ్వడమే నేను చేసిన పెద్ద తప్పు అని ఆయన పేర్కొన్నారు.నారాయణపేట పట్టణానికి చెందిన టీ న్యూస్ రిపోర్టర్ అంబాదాస్ మాట్లాడుతూ..తన భార్య సెల్ ఫోన్ వచ్చిన లింకులను అనుకోకుండా ఓపెన్ చేయగా వివిధ దాఫాలుగా మొత్తం రూ.40 వేలు సైబర్ క్రైమ్ కు గురయ్యాయని తెలిపారు. పోలీసుల సూచన మేరకు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కాల్ చేయగా స్టేట్ సైబర్ క్రైమ్ టీం ద్వారా అందులో మొత్తం రూ.38, 000 ఫ్రీజ్ చేశారు.వాటిని జిల్లా సైబర్ క్రైమ్ టీం సహాయంతో సంబంధిత బ్యాంకుల వారితో మాట్లాడి అమౌంట్ రూ.38,000 రిటన్ రావడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ విధంగా పలువురు తాము సైబర్ మాసాలకు గురైన విషయాలను సభాముఖంగా వివరించడంతో ఈ సైబర్ అవగాహన సదస్సు అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది.



## గురుకుల బాలుర పాఠశాల ను

# సందర్శించిన టిఆర్ఎస్ ఇంచార్జి బోడ జనార్ధన్....





బెల్లంపల్లి (డీకే చాటింపు ) పట్టణంలోని తాళ్ల గురజాల రోడ్డు లో గల తెలంగాణ ప్రభుత్వ గురుకుల బాలుర పాఠశాలను మాజీ కార్మిక శాఖ మంత్రి తెలంగాణ రక్షణ సేన బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బోడ జనార్దన్ సందర్శించి పాఠశాల వసతులు మరియు విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనాలు చేసి ఆహార నాణ్యత గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు సిద్ధంశెట్టి సాజన్ మరియు బెల్లంపల్లి పట్టణ ఇంచార్జ్ మత్తమారి శశికాంత్, మరియు పార్టీ కార్యకర్తలు కందుల స్వరాజ్, సబ్బని శ్రావణ్, రెడ్డవేన శ్రీనాథ్, బండారి రేవంత్, సాయి వర్మ, అభి, అజయ్, హరీష్ యాదవ్ కార్తీక్ పాల్గొన్నారు.

# అకెనపల్లి లో ఘనంగా పోచమ్మ బోనాలు....

బెల్లంపల్లి(డీకే చాటింపు ) మండలం లోని ఆకెనపల్లి గ్రామంలో బుధవారం పోచమ్మ, లక్షర్ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు అందరూ కలిసి ప్రతి ఇంటికి బోనాలు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధమళ్ళ వెంకటి,,డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దర్శి సత్యనారాయణ,మరియు గ్రామ పెద్దలు వడ్ల రవీందర్, కొల్లూరి రాజయ్య,ఉప్పులపు పోశం, తోట రాజయ్య, కొత్తపల్లి కుమార స్వామి, ఉప్పరి అంజయ్య,గోలి సుధాకర్,తాళ్ల పోషయ్య. చొపరి కుమార్, అనీవేనా గణపతి, సోమిశెట్టి మల్లేష్ మరియు యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన లో ప్రజలు పడుతున్న

# ఇబ్బందులను తీర్చడమే కాంగ్రెస్ శ్రేణుల లక్ష్యం



### టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి

మహేశ్వరం,(డీకే చాటింపు,) ప్రజాపాలన లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తీర్చడమే కాంగ్రెస్ శ్రేణుల లక్ష్యంఅని టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ప్రశాంతి హిల్స్ డివిజన్ 58. లోని లెనిన్ నగర్ లో 33 వార్డ్ లో ఆలేటి గిరిబాబు ఆధ్వర్యంలో టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్ స్థానికసమస్యలపై దృష్టిసాధించారు బోనాల పండగ మరియు వర్షాలు వస్తున్న నేపథ్యంలో బస్తీబాట లో భాగంగా స్థానిక సమస్య లను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల ను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీనాయ కులు మాజీ కోప్షన్ సభ్యులు జెటవత్ రవినాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ చరణ్ రెడ్డి సామిడి ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరవాత్ స్వామి నాయక్, నక్క బాలకృష్ణ, గడివేముల కృష్ణ, టిట్ల కృష్ణ, కమోజీ తిరుపతయ్య సార్ల రవి గుడేటి నర్సింహా, కేతావత్ చిన్న, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో సింగరేణి క్వార్టర్స్ కి వెంటనే విద్యుత్ సరఫరా చేయాలి....

బెల్లంపల్లి (డీకే చాటింపు ) బెల్లంపల్లి పట్టణంలోని సరెండర్ క్వార్టర్స్ పేరిట అటు సింగరేణి ఇటు ప్రభుత్వం పట్టించుకోక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కంటున్నారని తెలంగాణ రక్షణ సేన బెల్లంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బోడ జనార్దన్ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ విద్యుత్ పునరుద్ధరణ పై సింగరేణి అధికారులు అలసత్వం వీడి ప్రజలకు విద్యుత్ పునరుద్ధరించాలని అన్నారు, స్థానిక ఎమ్మెల్యే ఈ విషయం పై తక్షణం జోక్యం చేసుకోకపోతే, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడిస్తాం అని హెచ్చరించారు.



# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సైబర్ నేరాల నివారణకు అవగాహనే ప్రధాన ఆయుధం

-అప్రమత్తతో ప్రజల ఆస్తులు, ప్రాణాలను కాపాడుకోవచ్చు... -దొంగలు ఇంటి తలుపులు పగులగొట్టి రావడం కాదు... -మొబైల్ ఫోన్ ద్వారానే దొంగలు మన జీవితాల్లోకి ప్రవేశిస్తున్నారు... -జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక... -జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్... -గ్రామ స్థాయిలో మన ఊరు- మన పోలీస్ కార్యక్రమం... -సురక్ష కా తిరంగా-సైబర్ జాగృత్ దివస్"సందర్భంగా... -జిల్లా పోలీసు శాఖ డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్(డి4జ)ఆధ్వర్యంలో సైబర్ అవగాహన సదస్సు... -సురక్ష కా తీరంగ్,సైబర్ అవగాహన గోడపత్రిక ఆవిష్కరణ... -అవగాహన సదస్సుకు విశేష స్పందన...

నారాయణపేట,(డీకే చాటింపు): సైబర్ నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే..అవి జరగకుండా ముందుగానే ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే అత్యంత ప్రభావవంతమైన మార్గమని జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక,జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు." సురక్ష కా తిరంగా-సైబర్ జాగృత్ దివస్"సందర్భంగా జిల్లా పోలీసు శాఖ డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ (డి4జ)ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అభినందన్ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన భారీ సైబర్ అవగాహన సదస్సులో కలెక్టర్,ఎస్పీ పాల్గొని ప్రసంగించారు.

**సైబర్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రజాప్రతినిధుల సామాజిక బాధ్యత**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో సైబర్ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రజాప్రతినిధుల సామాజిక బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి గ్రామపంచాయతీ సమావేశంలో సైబర్ నేరాలపై ప్రత్యేక అజెండా చేర్చి ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచులకు సూచించారు.అలాగే మహిళా సంఘాలు,వీఓలు, స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో కూడా సైబర్ భద్రత అంశాన్ని తప్పనిసరిగా చర్చించాలని కోరారు.విద్యార్థులు ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులకు,ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలియజేసి సైబర్ భద్రతపై అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో తాను చూసిన అనేక సైబర్ మోసాల ఘటనలను ప్రస్తావిస్తూ,"డిజిటల్ అరెస్ట్" పేరుతో ఓ రిటైర్డ్ ఉపాధ్యాయుడి నుంచి రూ. 75 లక్షలు కాజేసిన ఘటనను ఉదాహరణగా వివరించారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీసుల సమన్వయం



తో ప్రత్యేక బృందాలు చర్యలు చేపట్టినా, నిందితులు డబ్బును దేశవ్యాప్తంగా వందలాది బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడంతో మొత్తం సొమ్మును తిరిగి



రాబట్టడం క్లిష్టంగా మారిందన్నారు. సైబర్ నేరాల వెనుక అత్యంత పటిష్ఠమైన నెట్‌వర్క్‌లు పనిచేస్తున్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సైబర్ మోసానికి గురైన వారు భయం,సిగ్గు లేదా అపోహలతో ఫిర్యాదు చేయకుండా ఉండరాదని, వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేసి పోలీసులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.సమయానికి ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి వచ్చే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. సోషల్ మీడియా,మొబైల్ యాప్‌లు,నకిలీ ప్రకటనలు, ఫ్రీ గిఫ్ట్‌లు,లక్కీ డ్రాలు,తక్షణ నగదు ఆఫర్ల పేరుతో వచ్చే సందేశాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, "ఎవరూ ఉచితంగా డబ్బు ఇవ్వరు"అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

**మొబైల్ ఫోన్ ద్వారానే దొంగలు మన జీవితాల్లోకి**

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ సైబర్ నేరాలు కేవలం ఆర్థిక నష్టానికే పరిమితం కావని,కొన్నిసార్లు బాధితుల జీవితాలను తీవ్రంగా దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.సైబర్ నేరగాళ్లు ప్రజలను భయం,ఆశ అనే రెండు ప్రధాన ఆయుధాలతో మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.ఉద్యోగాల పేరుతో నకిలీ లింకులు పంపడం,వ్యక్తిగత ఫోటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేయడం,డిజిటల్ కరెన్సీ (బిట్‌కాయిన్)ద్వారా డబ్బులు డిమాండ్ చేయడం వంటి పద్ధతుల్లో అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని వివరించారు.తాను కొత్తగూడెంలో విధులు నిర్వహించిన సమయంలో ఉద్యోగం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన ఓ గిరిజన యువతి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని,ఆమె ఫోటోలను మార్ఫింగ్ చేసి కుటుంబ సభ్యులకు పంపిస్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన ఘటనను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. సకాలంలో పోలీసుల జోక్యంతో ఆమెను రక్షించగలిగామన్నారు. మాదాపూర్‌లో విధులు నిర్వహించిన సమయంలో





ఓ ప్రముఖ సినీ నటుడి పేరుతో జరిగిన సైబర్ మోసంలో ఓటీపీ పొందడం ద్వారా కోట్ల రూపాయలు కాజేసిన ఘటనను ప్రస్తావిస్తూ,ఎంత చదువుకున్న వారైనా ఒక్కక్షణం నిర్లక్ష్యం చేస్తే సైబర్ నేరాలకు బలయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. నారాయ ణపేట జిల్లాలో రైతు బీమా,ప్రైవేట్ బీమా సొమ్ము అందుకున్న ఓ కుటుంబం బ్యాంకు ఖాతా నుంచి లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్లు కాజేసిన ఘట నను గుర్తు చేస్తూ..కుటుంబభవిష్యత్తుకు ఆధారమైన సొమ్మును కోల్పోవడం ఎంతటి విషాదమో ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా సాధారణ నేరాల కంటే సైబర్ నేరాల ద్వారా జరుగుతున్న ఆర్థిక నష్టం అనేక రెట్లు ఎక్కువగా ఉందని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ పిలుపునిచ్చారు.యువతలో పెరుగుతున్న ఆన్‌లైన్ గేమింగ్ వ్యసనాన్ని మోసగాళ్లు దుర్వినియోగం చేస్తున్నారని,గతంలో ప్రాణాంతకంగా మారిన"బ్లూ వేల్"వంటి గేమ్‌లను ఉదాహరణగా ప్రస్తావిస్తూ తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగాన్ని పర్యవేక్షించాలని సూచించారు." ఈ రోజుల్లో దొంగలు ఇంటి తలుపులు పగులగొట్టి రావడం కాదు... మన మొబైల్ ఫోన్ ద్వారానే మన జీవితాల్లోకి ప్రవేశిస్తున్నారు.ప్రతి సందేశం, ప్రతి లింక్,ప్రతి కాల్ పట్ల అప్రమత్తంగా ఉండాలి"అని ఎస్పీ పేర్కొన్నారు.సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా1930 హెల్ప్‌లైన్కుకాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

**మన ఊరు-మన పోలీస్ :** గ్రామ స్థాయిలో పోలీసు సేవలను మరింత చేరువ చేసేందుకు మన ఊరు-మన పోలీస్ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల్లో పోలీసు సమాచార గోడలు,ఫిర్యాదు పెట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.కేసుల పురోగతి,అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు,సైబ ర్ భద్రతకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ స్థాయిలోనే ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు గ్రామ పరిపాలనలో భాగంగా సైబర్ భద్రతపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

అనంతరం సురక్ష కా తీరంగ్,సైబర్ అవగా హన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి తదుపరి సైబర్ నేరాల పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాల బారిన పడకుండా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

డీఎస్పీలు మహేష్,నల్లపు లింగయ్య,డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్,సీఐలు శివశంకర్,రామ్ లాల్, భగవంత్‌రెడ్డి,సైదులు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారు లు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు,ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎం లు, విద్యార్థులు ,మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు సుమారు5 వేల మంది ఈ అవగాహన సదస్సుకు హాజరయ్యారు.

# దర్గాలో రూ 50 లక్షలతో సీసీ రోడ్డు,రూ 30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ కొప్పుల రాజేందర్ ((డీకే.చాటింపు) వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 48వ డివిజన్ పరిధిలో గత మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట దర్గా రోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం దర్గా ఉత్సవాల సమయంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.30 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు కూడా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.శంకుస్థాపనల అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాజీపేట దర్గా రోడ్ సమస్య దశాబ్దాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు. బోడగుట్ట, కడిపికొండ, ఇందిరానగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ఈ రహదారిపై ఆధారపడుతున్నారని, గతంలో ఈ సమస్యపై అనేక ధర్నాలు, ఆందోళనలు, పోలీసు పికెటింగ్‌లు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. దర్గా పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమన్నారు. నెల రోజుల్లో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించినట్లు తెలిపారు.అదేవిధంగా ఆర్ఈసీ రోడ్ నుంచి బయటకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి సుమారు రూ.20 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, ఎంపీ డాక్టర్ కావ్యతో పాటు సంబంధిత మంత్రులతో కూడా ఈ అంశంపై చర్చించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనతో ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తాము తీసుకొచ్చిన అభివృద్ధి పనులపై కూడా నిరాధార ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. దర్గా రోడ్, కాజీపేట బస్టాండ్, రైల్వే ఓవర్ బ్రిడ్జి వంటి దశాబ్దాల సమస్యలను పరిష్కరించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న పనుల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిని కూడా కొందరు కావాలనే అడ్డుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజల సంక్షేమం కంటే రాజకీయాలకే ప్రాధా న్యత ఇస్తున్న ఇలాంటి అభివృద్ధి నిరోధకులను ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు.వరంగల్ నగరం అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, గత రెండున్నర సంవత్సరాల్లో అనేక కీలక సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు.

ముప్పై సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వం పనితీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే శక్తులను ప్రజలు తిరస్కరించి, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ పెరగడం స్థానికంగా బీజేపీ,బిఆరెస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పు ద్రోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పోతురవేణ శివకుమార్ కుటుంబా నికి అండగా నిలిచేందుకు విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక పరిహార చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా,మాజీ కార్పొరేటర్లు అబూ బక్కర్,జక్కుల రవీందర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో ప్రభుత్వ వాటా తగ్గింపును వెంటనే ఉపసంహరించుకోవాలి..

## - అధ్యక్షుడు శ్రీహరి డిమాండ్




హనుమకొండ కె.వేణుగౌడ్ (డీకే చాటింపు ) అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం( ఏఐఐ ఈ ఏ) పిలుపు మేరకు ఎల్ఐసిలో ప్రభుత్వ వాటా తగ్గింపును నిరసిస్తూ నేడు ఐ సి ఈ యూ వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో హనుమకొండ డివిజనల్ కార్యాలయం వద్ద లంచ్ అవర్ డిమాన్స్ట్రేషన్ బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ సి ఈ యూ వరంగల్ డివిజన్ అధ్యక్షులు కామ్రేడ్ బి. శ్రీహరి మాట్లాడుతూ,ఓ ఎఫ్.ఎస్. ద్వారా ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాను మరింత తగ్గించడం ప్రజా రంగాన్ని బలహీనపరిచే చర్య అని అన్నారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎల్ఐసిని బలోపేతం చేయాల్సింది పోయి, ప్రభుత్వ యాజమాన్యాన్ని తగ్గించడం పాలసీదారుల ప్రయోజనాలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రతిపాదిత ఓ ఎఫ్ ఎస్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ ఎం ప్రభాకర్ మాట్లాడుతూ, ఎల్ఐసి ప్రభుత్వ రంగ స్వరూపాన్ని కాపాడేందుకు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని, (ఏఐఐ ఈ ఏ) పిలుపును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ సి ఈ యూ వరంగల్ డివిజన్ సంయుక్త కార్యదర్శి కామ్రేడ్ ఎ చంద్రశేఖర్, కోశాధికారి కామ్రేడ్ రేష్మ,,డివో బేస్ యూనిట్ ప్రెసిడెంట్, కామ్రేడ్ సంధ్యారాణి కార్యదర్శి కామ్రేడ్ జే కుమార్ రాజు యూనియన్ నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట కుంటల ఏర్పాటుతో జల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి..

## జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి



హనుమకొండ. కొప్పుల రాజేందర్ (డీకే.చాటింపు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'జలసిరి' కార్యక్రమంలో భాగంగా పంట కుంటల (ఫామ్ పాండ్స్) ఏర్పాటులో నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పకుండా సాధించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శేషాద్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలు, ఎంపీఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జలసిరి గ్రామ అభివృద్ధి ప్రణాళిక అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పంట కుంటల ఏర్పాటు వల్ల వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, సాగునీటి లభ్యత వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఈ అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పంట కుంటల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు.

ఇప్పటికే పంట కుంటలు ఏర్పాటు చేసి ప్రయోజనాలు పొందుతున్న ప్రాంతాలకు రైతులను తీసుకెళ్లి ప్రత్యక్షంగా వాటి ఉపయోగాలను వివరించాలని అధికారులకు సూచించారు.దీనివల్ల రైతుల్లో అవగాహన పెరిగి పంట కుంటల ఏర్పాటుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో అన్ని అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం సాధించి, గ్రామ సభల ద్వారా త్వరితగతిన సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. శాస్త్రీయ ప్రణాళికతో గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే గ్రామీణాభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించేందుకు జల సంరక్షణ చర్యలు అత్యంత అవసరమని అన్నారు. పంట కుంటలు, ఊర కుంటలు, ఇంకుడు గుంతలు వంటి నీటి సంరక్షణ నిర్మాణాలను విస్తృతంగా ఏర్పాటు చేయడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకొని భవిష్యత్ అవసరాలకు వినియోగించుకోవచ్చని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఎల్. రమాకాంత్,ఎంపీడీవోలు, ఎంపీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్‌లో బోనాల ఏర్పాట్లపై బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పర్యటన..




హైదరాబాద్,(డీకే చాటింపు) రానున్న బోనాల మహోత్సవాల సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో ఉన్న శ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ఈరోజు ఉదయం గడ్డిఅన్నారం డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు బోనాల పండుగకు ముందే కాలనీలోని ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయాలని, శానిటేషన్‌ను మెరుగుపరచాలని, వీధి దీపాలను (స్ట్రీట్‌లైట్స్) సక్రమంగా ఏర్పాటు చేయాలని, అలాగే ఇతర స్థానిక సమస్యలను బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి బోనాల పండుగకు ముందే ప్యాచ్ వర్క్ మరమ్మతులు పూర్తి చేయాలని, శానిటేషన్ చర్యలు చేపట్టాలని, స్ట్రీట్‌లైట్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి తక్షణమే అవసరమైన పనులు చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.బోనాల పండుగను భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించుకునేలా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఎస్ఎఫ్ఏ యాకయ్య, నేతాజీ నగర్ కాలనీఅధ్యక్షులు మూర్తి యాదవ్, కాలనీ వాసులు చందర్, సాయి, బీజేపీ నాయకులు శ్రీధర్ రెడ్డి, సిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి..హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి



హనుమకొండ కొప్పుల రాజేందర్ (డీకే.చాటింపు) గౌరవెల్లి ప్రాజెక్ట్ పరిధిలోకి వస్తున్న భీమదేవరపల్లి, వేలేరు, ధర్మసాగర్ మండలాల్లోని గ్రామాలలో భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో గౌరవెల్లి ప్రాజెక్ట్ భూసేకరణ పురోగతిపై ఆర్డీవో, తహసీల్దార్లు, నీటిపారుదల అధికారులతో ఇన్చార్జి కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భూసేకరణ ప్రక్రియ పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ భూసేకరణ ప్రక్రియ లో సర్వేను అధికారులు త్వరితగతిన చేపట్టాలన్నారు. తహసీల్దార్లు, సర్వేయర్లు, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో భూసర్వే ను పూర్తి చేయాలన్నారు. వారం రోజుల్లో వేలేరు మండలంలోని రెండు గ్రామాలలో సబ్ డివిజన్ రికార్డు పూర్తి చేసి నివేదిక అందజేయాలన్నారు. ఇప్పటి వరకూ సర్వే పూర్తి చేసిన భూసేకరణకు సంబంధించి అవార్డు ఎంక్వయిరీ పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, సాగునీటిపారుదల శాఖ డీఈ చైతన్య, భూములు కొలతలు శాఖ ఏడీ నూర్ సింగ్, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, భీమదేవరపల్లి, వేలేరు, ధర్మసాగర్ తహసీల్దార్లు రాజేష్, కోమి, భావ్ సింగ్, సర్వేయర్ కవిత, అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి...

### అంగన్‌వాడీ కేంద్రంలో పరిశుభ్రత, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి....

### దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆకస్మిక సందర్శన - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...



జనగామ/దేవరుప్పుల ఆగస్టు 5 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి పసునూరి దేవేందర్ : జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను,అదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. బుధవారం ఈసందర్భంగా ప్రాథమిక పాఠశాలలోని 2వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.

అనంతరం కలెక్టర్‌లి విద్యార్థులతో మాట్లాడుతూ.. వారి పేర్లు, ఏ తరగతి చదువుతున్నారు? రోజూ పాఠశాలకు వస్తున్నారా? ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థమవుతున్నాయా? తెలుగు, ఇంగ్లీష్ చదవగలుగుతున్నారా? గణితంలో కూడికలు, తీసివేతలు చేయగలుగుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపొందించే విధంగా బోధన ఉండాలన్నారు.

అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారుల ఆరోగ్యం, పోషకాహార పంపిణీ, హాజరు, తదితర అంశాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, కేంద్రంలో పరిశుభ్రతను పాటిస్తూ ప్రతి చిన్నారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ తనిఖీలో గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేసిన కే.యూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్




హనుమకొండ కొప్పుల రాజేందర్ (డీకే.చాటింపు) కే.యూలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి జాతీయ ఉత్సవాలను జై గౌడ ఉద్యమం ఆధ్వర్యంలో ఆగస్టు 10 న సోమవారం ఉదయం 11 గంటలకు రవీంద్రభారతి ప్రధాన ఆడిటోరియంలో జరుగుతున్న కార్యక్రమానికి దేశవ్యాప్తంగా గౌడ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు,ఉద్యోగ నేతలు, గౌడ సంఘాలు నాయకులు పాల్గొంటున్నా నేపథ్యంలో అందులో భాగంగా బుధవారం కాకతీయ యూనివర్సిటీ గేట్ ఎదురుగా పాపన్న గౌడ్ 376 వ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ లో జరిగే కార్యక్రమం పోస్టర్ ను జై గౌడ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా కే.యూ పాలక మండలి సభ్యులు జై గౌడ్ ఉద్యమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలకు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సొల్తీ కిరణ్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జూలూరు రంజిత్ గౌడ్, బత్తిని మొగిలయ్య గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కునూర్ రంజిత్ గౌడ్, ఐనవోలు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నకిరేకంటి మోహన్ గౌడ్, మోకుదెబ్బ హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, జై గౌడ్ సంఘం నాయకులు బొల్లికొండ వినోద్ గౌడ్, చిర్ర సుమన్ గౌడ్, శ్రవణ్ గౌడ్, చిర్ర రాజేష్ గౌడ్, కునూర్ రాకేష్ గౌడ్, బోడిగే సతీష్ గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దస్తావేజులేఖర్ల సమస్యలను పరిష్కరించాలి

రాయచోటి, : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.396తో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది దస్తావేజులేఖర్లు, స్టాంపు వెండర్లు, డీటీపీ ఆపరేటర్ల జీవనోపాధి ప్రమాదంలో పడిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయచోటి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం రాయచోటిలో దస్తావేజులేఖర్లు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పీపీపీ విధానంలో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటుతో చిన్న వృత్తిదారుల ఉపాధి పూర్తిగా దెబ్బతింటుందని పేర్కొన్నారు. దస్తావేజుల తయారీ హక్కులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం వల్ల ఏళ్ల తరబడి ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లలో ఆధార్ ఓటీపీ సమస్యలు, సర్వర్లు తరచూ పనిచేయకపోవడం, డేటాబేస్ లోపాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చెల్లించిన చలానా సొమ్ము వృథా కావడంతో ప్రజల ఆగ్రహానికి దస్తావేజులేఖర్లు బలవుతున్నారని తెలిపారు.చిన్న వృత్తిదారుల జీవనోపాధిని కాపాడాల్సిన ప్రభుత్వమే వారి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే నిర్ణయాలు తీసుకోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. జీఓ నెం.396ను తక్షణమే రద్దు చేసి, దస్తావేజులేఖర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల హక్కులు, చిన్న వృత్తిదారుల సంక్షేమ పరిరక్షణ కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,పట్టణ అధ్యక్షుడు నవాజ్, నాయకులు అన్నా సలీం,ఖలీల్, యూసుఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

డీకే సారథ్యంలో చాటింపు
తెలంగాణ దిన పత్రిక
గురువారం, ఆగస్టు,6, 2026

# ఇది ఉద్వేగం కాదు.. మనిషిలో దాగిన క్రూరత్వం!

చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు, హత్యలు కేవలం చట్టపరమైన సమస్యలు మాత్రమే కావు. ఈ నేరాల వెనుక దాగి ఉన్న క్రూర మనస్తత్వం, సామాజిక వైఫల్యాలు, నైతిక సంక్షోభం గురించి విశ్లేషించే కథనం. చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు, వాటి తర్వాత వెలుగులోకి వస్తున్న అమానుష హింస, హత్యలు సమాజాన్ని కుదిపేస్తూనే ఉన్నాయి. ప్రతి సంఘటన తర్వాత ఒకే రకమైన ఆవేదన వ్యక్తమవుతోంది. కొవ్వొత్తుల ర్యాలీలు జరుగుతున్నాయి. న్యాయం కోసం నినాదాలు వినిపిస్తున్నాయి. కఠిన శిక్షల కోసం డిమాండ్లు పెరుగుతున్నాయి. కానీ ఈ ఆగ్రహం, దుఃఖం , ఆందోళనలు, మానసిక సంఘర్షణలు అసలు మూలాన్ని వెతకడంలో అలసిపోతున్నాయి . ఇలాంటి నేరాలకు పాల్పడే వ్యక్తుల మానసిక ప్రవృత్తి ఏమిటి? అది ఒక్క క్షణపు ఉద్వేగమా? లేక వారి వ్యక్తిత్వంలోనే దాగి ఉన్న ఏదైనా చీకటా? లేదా వారి జీవితం, వారి స్వతః సిద్ధ మానసిక కోణం ఇలాంటప్పుడే బయటపడుతోందా!? ఇన్నాళ్లు మనం దానిని ఇగ్నోర్ చేశామా? ఇవే ఆ మూలాలు.. ఇలాంటి నేరాలు జరగగానే ఆ క్రూరుడిని ఒక గాటన కట్టేస్తాం "అదుపు తప్పిన కోరిక", "క్షణిక ఉద్వేగం", "ఆవేశం" వంటి అనేక పొరల మాటున అతను చేసిన గాయాన్ని మర్చిపోతున్నాం. కానీ వయసుతో సంబంధం లేకుండా, పరిస్థితుల అంశం లేశ్యమాత్రమైనా లేకుండా చిన్నారులపై, మహిళలపై, జరిగే అత్యాచారాలను, వాటి తర్వాత జరిగే హత్యలను పరిశీలించినప్పుడు ఇవన్నీ అసంపూర్ణాలు కదా!. అవును ఒకవేళ అది నిజంగానే ఒక్క క్షణపు ఉద్వేగమే అయితే, ఆ దారుణ కృత్యానికి ముందూ, వెనుకా కనిపించే పాశవిక హింస సంగతి ఏమిటి? చిన్నారి భయాన్ని చూస్తూ, చిన్నారి లేదా ఆమె అసహాయతను గమనిస్తూ, ఆ బాధను గ్రహిస్తూ కూడా తనను తాను మనిషిగా మరచిపోయి మృగత్వాన్ని కొనసాగించడం ఏ రకపు ఉద్వేగం? తన తనకాలమాన పరిస్థితులు, తన సోషల్ స్టేటస్, అందులో తాను అప్పటివరకూ పొందిన పేరు అన్నీ వదిలేసి కేవలం తన పశుత్వాన్ని మాత్రమే తాను నిరూపించుకోవడానికి సిద్ధపడటం ఏమిటి ! పోనీ నేరం జరిగిన తర్వాత అయినా తనను తాను గుర్తిస్తున్నారా? హత్యలకూ దిగుతున్నారు అదీ అత్యంత కర్కశంగా.. ఎవిడెన్స్‌ను చెరిపేయడానికి తొక్కకూడని దారులు తొక్కుతూ ఒక తప్పుకు వంద తప్పులు చేస్తూ పోతున్నారు? బయటపడతాననే భయంతో బాధితులకు ఇంకా ఇంకా నరకం చూపెడుతున్నారు. అసలిక్కడి వాస్తవం క్షణిక ఉద్వేగం కాదు. అతని లోపలి ఎన్నో రోజుల క్రూరత్వం. ఒక చిన్నారి కన్నీళ్ల కంటే తన కోరిక పెద్దదిగా కనిపిస్తోంది, ఒక చిన్నారి ప్రాణం కంటే తన రక్షణ ముఖ్యమైపోతోంది, ఎదుటివారి బాధను గుర్తించలేని నైతిక పతనం ఇది. ఒక మనిషి మరొక మనిషిని మనిషిగా చూడలేని స్థితి ఇది. సైకాలజీ దీనిని మానవత్వాన్ని హరించడంగా నిర్వచిస్తుంది. అంటే ఎదుటివారి వ్యక్తిత్వం, హక్కులు, బాధ అన్నీ అదృశ్యమై, అతను లేదా ఆమె కేవలం ఒక వస్తువుగా మారిపోవడం, తన ఆనందం, తన మానసిక వికారం తీర్చుకోవడానికి వారు ఒక ఆటబొమ్మగా వీరి దృష్టికి కనిపించడం. పోనీ ఇది క్షణకాలపు ఉద్వేగం కాదు, ఇది వారి వ్యక్తిత్వంలో భాగమే అనుకుంటే, అటువంటి వ్యక్తులను మనం ఎలా గుర్తించాలి? ఎవరిని నమ్మాలి? ఎవరిని అనుమా నించాలి? ఇలాంటి నేరాలు చేసే వారు మనకేం రాక్షసుల్లా కనిపించరు. వారి ముఖాలపై క్రూరత్వం రాసి ఉండదు. వారు కుటుంబ సభ్యులుగా, బంధువులుగా, పొరుగువారిగా, సహోద్యోగులుగా, కొన్నిసార్లు సమాజంలో అత్యంత గౌరవనీయులుగా కూడా ఉంటారు."అతను అలాంటి వాడని అనుకోలేదు." అనేంత మంచివాడిగా మన మధ్య తిరుగుతూ మనతోనే జీవిస్తుంటారు. ఇదే ఇప్పటి సమాజం ఎదుర్కొంటున్న అసలైన సవాలు, ఒకానొక చీకటిని గురించిన భయం. ఇది కేవలం ఒక వ్యక్తి సమస్య కాదు. మనుషులను అర్థం చేసుకునే మన సామర్థ్యపు సమస్య, విలువల సమస్య. మనం చూసేది ఒక పబ్లిక్ ఇమేజ్‌ని మాత్రమే అయితే? మనకు కనిపించని అతని మరో ప్రపంచం!? ఆ చీకటిని ముందుగానే గుర్తించలేని మన నమ్మకం!? ఇవన్నీ ప్రశ్నలే. మనం చేస్తున్న కొవ్వొత్తుల ర్యాలీలతో మనతో నిలబడ్డ వ్యక్తుల అసలు రంగు మనం చూసేది ఎలా!? వారి అంతర్ముఖ చిత్రాలు చిత్రించేది ఎలా!? అందుకే చిన్నారులపై జరిగే లైంగిక హింసను కేవలం చట్ట పరమైన సమస్యగా చూడలేం. అది సామాజిక సమస్య. నైతిక సమస్య. మానసిక సమస్య. అంతకన్నా ముందు అది ఒక నాగరికత సంక్షోభం. ఎందుకంటే ఒక చిన్నారి ప్రపంచాన్ని మొదటిసారి విశ్వసించడం నేర్చుకుంటున్న సమయంలో, అదే ప్రపంచం ఆమెకు భయంగా మారకూడదు. ఒక మనిషిని నమ్మడం నేర్చుకుంటున్న సమయంలో, అదే మనిషి ద్వారా తను ప్రమాదంలో పడకూడదు. ఎందుకంటే ఈ నేరాలు కేవలం శరీరాలను గాయప ర చవు.

విలేకరులు కావలెను

రాజకీయ సంచలనాలకు
ప్రతీకగా నిలిచిన
డీకే సారథ్యంలో
చాటింపు
తెలంగాణ దినపత్రిక

డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

## తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ సార్ --

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత

### నేడు జయశంకర్ సార్ జయంతి సందర్భంగా...



తెలంగాణ చరిత్రను పరిశీలిస్తే కొందరు వ్యక్తులు తమ జీవితాన్నే ఒక ఉద్యమంగా మలుచుకొని సమాజానికి దిశానిర్దేశం చేశారు. అలాంటి మహనీయుల్లో అగ్రగణ్యులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితమంతా అంకితం చేసిన ఆయనను తెలంగాణ ప్రజలు ప్రేమతో "తెలంగాణ జాతిపిత"గా గౌరవిస్తారు. ప్రతి సంవత్సరం ఆయన జయంతి సందర్భంగా ఆయన సేవలను, ఆశయాలను స్మరించుకోవడం తెలంగాణ సమాజం తన బాధ్యతగా భావిస్తుంది. 1934 ఆగస్టు 6న వరంగల్ జిల్లా అక్కంపేట గ్రామంలో జన్మించిన జయశంకర్ సార్ బాల్యం నుంచే తెలంగాణ ప్రాంతంపై జరుగుతున్న వివక్షను, సామాజిక-ఆర్థిక అసమానతలను గమనించారు. విద్యార్థి దశలోనే తెలంగాణ ఉద్యమం పట్ల ఆసక్తి పెంచుకున్న ఆయన, ఆ ఆసక్తిని జీవితాంతం ఒక ప్రజా ఉద్యమంగా కొనసాగించారు. ఆయనకు తెలంగాణ అనేది కేవలం భౌగోళిక ప్రాంతం కాదు; చరిత్ర, సంస్కృతి, భాష, ఆత్మగౌరవం, ప్రజల హక్కుల సమాహారం.

విద్యారంగంలో ఆచార్య జయశంకర్ ఒక విశిష్ట మేధావి. ఆర్థిక శాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి అధ్యాపకుడిగా సేవలందించారు. అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా పనిచేసి విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధనల ప్రోత్సాహం, విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. విద్య అనేది ఉద్యోగానికి మాత్రమే కాకుండా సమాజ మార్పుకు సాధనమని ఆయన నమ్మకం. తెలంగాణ ఉద్యమానికి ఆచార్య జయశంకర్ అందించిన గొప్ప సేవ ఆయన రూపొందించిన శాస్త్రీయ సిద్ధాంతం. తెలంగాణపై జరిగిన అన్యాయాలను కేవలం భావోద్వేగంతో కాకుండా గణాంకాలు, ఆర్థిక విశ్లేషణలు, పరిపాలనా అంశాలు, సాగునీరు, ఉద్యోగాలు, విద్య, బడ్జెట్ కేటాయింపులు వంటి అనేక రంగాల ఆధారాలతో దేశానికి వివరించారు. ఆయన పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి మేధోబలాన్ని అందించాయి. దేశంలోని మేధావులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ సమస్యలను అర్థం చేసుకునేలా చేశాయి. ఆచార్య జయశంకర్ వ్యక్తిత్వంలో మరో గొప్ప లక్షణం నిరాడంబరత. ఉన్నత పదవులు చేపట్టినా సాధారణ జీవనశైలిని విడిచిపెట్టలేదు. అధికారం కోసం ఆయన ఎన్నడూ ప్రయత్నించలేదు. ప్రజల హక్కుల కోసం మాత్రమే తన గొంతును వినిపించారు. ఆయన మాటల్లో స్పష్టత, ఆలోచనల్లో దూరదృష్టి, వ్యవహారంలో వినయం కనిపించేవి. అందుకే ఆయనకు రాజకీయ నాయకులతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, సామాన్య ప్రజలందరిలో అపారమైన గౌరవం లభించింది. 1969 తెలంగాణ ఉద్యమం నుంచి మలి దశ తెలంగాణ ఉద్యమం వరకు ఆయన పాత్ర అత్యంత కీలకమైనది. అనేక సభల్లో ప్రసంగిస్తూ తెలంగాణ అవసరాన్ని వివరించారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. తెలంగాణ ఉద్యమం హింసాత్మకంగా కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా సాగాలని ఎప్పటికప్పుడు సూచించారు. ఉద్యమం లక్ష్యం ఎవరికీ వ్యతిరేకంగా కాకుండా తెలంగాణ ప్రజలకు న్యాయం జరగడమేనని ఆయన స్పష్టం చేసేవారు. ఆచార్య జయశంకర్ భావజాలంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, స్వాభిమానం ప్రధాన విలువలు. తెలంగాణ ఏర్పడటం అంతిమ లక్ష్యం కాదని, ఆ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందాలని, గ్రామాలు అభివృద్ధి చెందాలని, రైతులు, కార్మికులు, యువత, మహిళలు అవకాశాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన కలల తెలంగాణ అంటే సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలు, ప్రజా సంక్షేమం కలిగిన రాష్ట్రం. 2011 జూన్ 21న ఆచార్య జయశంకర్ సార్ పరమపదించారు. ఆయన మరణం తెలంగాణ ఉద్యమానికి తీరని లోటుగా మారింది. అయినప్పటికీ ఆయన ఆశయాలు ప్రజల్లో సజీవంగా నిలిచాయి. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కోట్లాది మంది ప్రజలు ఆయన సేవలను కృతజ్ఞతతో స్మరించుకున్నారు. రాష్ట్ర ఆవిర్భావాన్ని చూసే అవకాశం ఆయనకు లేకపోయినా, ఆ విజయానికి బలమైన సిద్ధాంత పునాదిని నిర్మించిన మహానుభావుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. నేటి తరానికి ఆచార్య జయశంకర్ జీవితం ఒక గొప్ప పాఠం. లక్ష్యం పట్ల అంకితభావం, నిజాయితీ, పరిశోధనా దృక్పథం, ప్రజల పట్ల నిబద్ధత ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆయన నిరూపించారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తుంది. ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం మాత్రమే కాదు, ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి తెలంగాణ పౌరుడి బాధ్యత. విద్యను సామాజిక మార్పుకు సాధనంగా ఉపయోగించడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, సమానత్వం కోసం కృషి చేయడం, తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం ద్వారా ఆయన ఆశయాలకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతాం. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆచార్య జయశంకర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన ఒక వ్యక్తి కాదు; ఒక ఆలోచన. ఒక నాయకుడు కాదు; ఒక సిద్ధాంతం. తెలంగాణ ఉన్నంతకాలం ఆయన పేరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా వెలుగుతూనే ఉంటుంది.తన జీవిమంతా తెలంగాణ కోసంతపించి, తన జీతం,జీవితం అంకితం చేసిన నిస్వార్థమైన పోరాటయోధుడు. అనేక విషయాలో, సమస్యలను తన బహుముఖప్రజ్ఞతో పరిష్కారం చూపినట్టి మేధావి. సమాజం సంక్షోభంలో ఉన్నప్పుడు విద్యావంతులు మౌనంగా ఉండకూడదని ఎందరినో మేల్కొలుపుతూనే తాను ముందుండి మార్గదర్శిగా నిలిచిన అలాంటి మహానుబావునికి యావత్తు తెలంగాణ ఋణ పడింది. పాలకులు తన సేవలకు గుర్తింపుగా పద్మవిభూషణ్ పురస్కారం లభించేలా కృషి చేయవలసిన అవసరం ఉంది. ట్యాంక్ బ్యాండ్ పై జయశంకర్ గారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి (ఆగష్టు6 )సందర్భంగా....) వారికి అక్షర నివాళి.

**సదానంద్ శ్రీమంతుల**
**సీనియర్ జర్నలిస్ట్**

## బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ ఓబిసి 11వ మహాసభ విజయవంతం చేయాలి

### అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం

హైదరాబాద్, ఆగస్టు5 (డీకే చాటింపు) ది అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు బీసీల హక్కుల సాధన కోసం ఆగస్టు ఏడవ తారీఖున బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ ఓబిసి 11వ మహాసభ విజయవంతం చేయాలని అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం విజయవంతం చేయాలని తెలంగాణలో ఉన్నటువంటి మన విశ్వ బ్రాహ్మణులు బీసీ సోదరులు ప్రతి ఒక్క బీసీకుల సంఘాలను కోరడం జరిగినది. బీసీలకు 42% ఇష్టమని యువ నందున మహిళలకు 33% ఇవ్వాలని మన జాతీయ బిసి చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సభ ఏర్పాటు చేయడం జరిగినది దానికి ముఖ్య అతిథిగా కర్ణాటక ముఖ్యమంత్రి, తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ గౌరవనీయులు బీసీ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ గౌరవనీయులు ఈటెల రాజేందర్ బీసీ ఎమ్మెల్యేలు మంత్రులు బీసీ



సంఘం నాయకులు మహిళా నాయకురాలు ప్రతి ఒక్కరూ పాల్గొని మనకొచ్చే హక్కుల గురించి చర్చించి మరియు మనమందరము కలిసి విజయవంతం చేయాలని కోరడం జరిగినది. జై విశ్వకర్మ జై బిసి

## ఓపెన్ జిమ్ మంజూరు చేయించిన మధుయాష్కిగౌడ్

### ధన్యవాదాలు తెలిపిన సమీప కాలనీవాసులు



ఎల్బీనగర్,ఆగస్టు 5,డీకే చాటింపు:-సాహెబ్ నగర్ డివిజన్ లోని బృందావన్ మెడోస్ వెంచర్ కి (బ్యాక్ సైడ్ టు సౌభాగ్య నగర్, మహాలక్ష్మి నగర్) ఓపెన్ జిమ్ శాంక్షన్ చేయించిన మధుయాష్కి గౌడ్ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎంపీ మధుయాష్కి కి ధన్యవాదములు తెలిపారు కాలనీ వాసులు మధుయాష్కి నీ ఈ కార్యక్రమానికి ఆహ్వానం చేసి ఆయన చేతులు మీదుగా ఈ ఓపెన్ జిమ్ ఓపెనింగ్ అవుతుంది అని ఈ సందర్భంగా సాహెబ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ నాయక్ కు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శివారు కాలనీ వాసులు, బృందావన్ మెడోస్ కాలనీ అధ్యక్షుడు పొణుగుపాటి శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లూఫిలింల కేసులో నిందితుడు కుంబాల రాజేష్ కు విమర్శించే నైతిక హక్కు లేదు...

### బీ ఆర్ ఎస్ వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్....




బెల్లంపల్లి (డీకే చాటింపు ) బ్లూఫిలిం ల కేసులో నిదితుడు, మహిళ ను ఎరచూపి ఉద్యోగాలు పెట్టిస్తానని నిరుద్యోగులను మోసం చేసిన కేసులో నిందితుడైన కాంగ్రెస్ పార్టీ నేత కంబాల రాజేష్ కు తనను విమర్శించే నైతిక హక్కు లేదని బీ ఆర్ ఎస్ వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ అన్నారు. బుదవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నీచ చరిత్ర గల రాజేష్ తన చరిత్రను మర్చిపోయి నిజాయితీ గా బ్రతుకుతున్న తన పై సత్యదూరమైనవిమర్శలు చేయడం గర్హనీయమన్నారు. హైదరాబాద్ లో ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఏజెన్సీ పెట్టుకొని ఇంజనీరింగ్ అడ్మిషన్లు చేసుకుని బ్రతికే తాను ఎవరి వద్దరూపాయితీసుకోలేదన్నారు.బ్రోకర్ దందాలుచేసుకొని,అమాయకులను మోసగిస్తూ జీవించేకుంబాల రాజేష్ అర్థరహితమైన ఆరోపణలు చేయడంఅనైతికమన్నారు. కుంభల రాజేష్ చేసిన ఆరోపణలురుజువుచేయాలని శ్రావణ్ డిమాండ్ చేశారు. తప్పుడు ఆరోపణల పై పరువు నష్టం దావా వేస్తానన్నారు. బీ ఆర్ ఎస్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడనైనతానుఅనేకమందిపేదవిద్యార్థుల కువిద్యాసంస్థల్లో అడ్మిషన్లుఇప్పిస్తూ విద్యార్థులను ప్రయోజకులను చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. నీచమైన రాజేష్ చరిత్రను,అతని వ్యవహారాల ను వారానికి ఒక బులెటిన్ పబ్లిక్ కు రిలీజ్ చేస్తానన్నారు. విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ యూత్ సబ్బని అరుణ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులుఎరుకల సుందర్ రావు, రేవెల్లివిజయ్ కుమార్,సుమంత్,మహేందర్,వెంకటేష్, నవీన్,కృష్ణంరాజు, హర్షవర్ధన్, సాయితదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన భాగ్యనగర్ కాలనీ వాసులు



ఎల్బీనగర్, ఆగస్టు 5, (డీకే చాటింపు) లింగోజీ గూడ భాగ్యనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 6 లో వర్షపు నీరు నిలిచి కాలనీ వాసులకు వాహనాలకు ఇబ్బందిగా మారిందని ఈ సందర్భంగా శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిస్థితి సమీక్షించి తక్షణ చర్యలకోసం అధికారులను సిబ్బందికి ఆదేశించడం జరిగింది.. ఈ సందర్భంగా కాలనీల వాసులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరగా తమ సమస్య పరిష్కారం అయ్యేలా చూడవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ పత్రాన్ని అందజేయడం జరిగిందనీ భాగ్యనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జగత్ రెడ్డి, మామిడి జగన్నాథ్ రెడ్డి తెలిపారు.

## గత్ సింగ్ నగర్ లోని అంగన్వాడి కేంద్రాన్ని మార్చవద్దు

### - సిడిపిఓ రేణుక కి వినతి పత్రం ఇచ్చిన డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్,

మహేశ్వరం, ఆగష్టు 5 (డీకే చాటింపు) మహేశ్వరం నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ లోని అంగన్వాడి కేంద్రాన్ని మార్చవద్దని చెప్పేసి డాక్టర్స్ కాలనీ డివిజన్ సంబంధించిన ముఖ్యమైన నాయకులు సిడిపిఓ రేణుక కి వినతి పత్రం ఇచ్చి , కోరడం జరిగింది అలాగే గత 20 సంవత్సరాల నుంచి ఇక్కడ అంగన్వాడి కేంద్రం నిర్వహిస్తున్నామని అందులో పిల్లలు ఒక 28 మెంబర్స్ ఉన్నారని ఇకనుంచి మార్చవద్దని నాయకులు మేడం గారిని కోరడం జరిగింది మేడం వెంటనే స్పందించి పై అధికారులు అధికారులతో మాట్లాడి చర్చించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్, డాక్టర్స్



కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు జిల్లెల కృష్ణ, షఫీ భాయ్, నహీం భాయ్,ఇమ్రాన్ అలీ,కొయడ జనార్దన్ గౌడ్,కండటి జంగారెడ్డి, మొగిళ్ళ మల్లేష్, కడియాల గోపాల్,కుర్మతి లక్ష్మయ్య,మాదాసు వెంకటేష్,మహబూబ్,సాయిమరియు తదితరులు పాల్గొన్నారు

## టీజిపిజెఏసి ఆధ్వర్యంలో చేపట్టిన ఆగస్టు 7 చలో హైదారాబద్ విజయవంతం చేయండి...





బెల్లంపల్లి (డీకే చాటింపు )ప్రభుత్వం గత మూన్నెల్లుగా ఎన్ హెచ్ పీ ఎస్ ప్రీమియం బలవంతంగా వసూల్ చేస్తున్నా నగదు రహిత వైద్యం సక్రమంగా అందించడంలేదని మూడేండ్లనా పీఆర్సి రిపోర్టే లేదు, 6 డిఏ లు పెండింగ్లోనేవున్నాయనీఅన్నారు.ప్రభుత్వం మాటలతోనే టైమ్ పాస్ చేస్తుందనీ విసిగిపోయిన టిజీపీజేఏసీ ఆగస్టు 7న ఛలో హైదరాబాద్, ఇందిరాపార్క్ పెన్షనర్ల మహాధర్నా చేయుటకై పిలుపు నిచ్చిందని అన్నారు.టిఆర్ఈఏ అధ్యక్ష, కార్యదర్శులు లింగయ్య, నర్సయ్య అన్నారు.పెన్షనర్లందరూ అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

# విరాళాల దొంగలకు శిక్ష పడాలంటే ప్రభుత్వం మారాలి



అయోధ్య: అయోధ్య రామాలయ విరాళాల దొంగలకు శిక్షపడాలంటే బిజెపి ప్రభుత్వం మారాలి అని ఆమ్ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'విరాళాల దొంగలకు శిక్ష పడాలని కోరుకునేవారు ప్రభుత్వంలో మార్పు తీసుకురావాలి. దొంగలకు శిక్ష పడాలంటే ముందు ప్రభుత్వం మారాలి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం, అక్కడి రాష్ట్ర ప్రభుత్వం దొంగలకు శిక్షపడనివ్వవు. అలాంటప్పుడు వారికి శిక్ష పడాలని కోరుకునే శ్రీరాముని భక్తులందరూ ప్రభుత్వాన్ని మార్చాలి. బార్ అసోసియేషన్ వారిని బహిష్కరించినప్పుడు నాకు సంతోషం కలిగింది. వీరు రాముడిని దేవుడిగా భావించరు. లేకపోతే వారు దొంగతనం చేసేవారు కాదు. శ్రీరాముడు వారికి సమస్తం ప్రసాదించాడు. 21 రాష్ట్రాల్లోనూ, కేంద్రంలోనూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో ఆయన వారికి సహాయపడ్డాడు. వారు కనీసం వెళ్లి దేవునికి కృతజ్ఞతలు చెప్పాలి' అని ఆయన అన్నారు. కాగా, వారు అధికారం కోసం, డబ్బుకోసం మాత్రమే సనాత ధర్మాన్ని ఉపయోగించుకున్నారు అని కేజ్రీవాల్ ఆరోపించారు. రామ మందిర ప్రతిష్ఠ జరిగి రెండున్నర సంవత్సరాలయింది. అంటే మొత్తం 891 రోజులు గడిచాయి. ఈ రెండున్నర సంవత్సరాలలో, హోం మంత్రి అమిత్ షా ఒక్కసారి కూడా రామ మందిరాన్ని సందర్శించలేదు. శ్రీరాముడి పేరును అత్యధికంగా దుర్వినియోగం చేసిన వ్యక్తి రామ మందిరానికి వెళ్లలేదు. నేను ఇంటర్నెట్‌లో పరిశీలించాను. చాట్‌జీపీటీని అడిగాను. జర్నలిస్టులతో మాట్లాడాను. అమిత్ షా టైమ్‌లైన్‌ను కూడా చూశాను. ఆయన తన ప్రసంగాలు, ఇంటర్వ్యూలలో 42 సార్లకు పైగా రామమందిరం గురించి ప్రస్తావించారు. అలాగే దాని పేరుతో ఓట్లు కూడా అడిగారు. ఈ సందర్భంగా అమిత్ షాను కొన్ని ప్రశ్నలు అడగాలనుకుంటున్నాను. మీకు (అమిత్‌షా) రామమందిరాన్ని సందర్శించాలని అనిపించడం లేదా? శ్రీరాముని ఆశీస్సులు మీకు అవసరం లేదా? రాముడిని మీరు దేవుడిగా భావించడం లేదా? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా అమిత్ షా తప్పక రామమందిరాన్ని సందర్శించాలని కేజ్రీవాల్ కోరారు.

# ఆత్మీయతకు అద్దం తెలంగాణ భాష....

తెలంగాణ ఆత్మీయతకు.. అద్దం. తెలంగాణ భాష. తెలంగాణ యాస భాషను అవహేళన చేయడం వెక్కిరించడం అంటే.. తెలంగాణ సమాజాన్ని అవమానించడమే అవుతుంది. ఇటువంటి అనేక అవమానాలను తెలంగాణ గడ్డ ఆరు దశాబ్దాలుగా ఎదుర్కొన్నది. నిజానికి తెలంగాణ యాసభాషలో జీవం ఉన్నది. ప్రతీ ఒక్కరినీ ప్రేమగా గుండెలకు హత్తుక్కొని గొప్ప భరోసా చెప్పినట్లుంటుంది. పరాయి వారిని సైతం చేరదీసే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ ప్రజల నిస్వార్థ జీవన విధానంలో నుంచి పుట్టిందే ఈ భాష. తెలంగాణకు యాస భాషనే కిరీటం. తెలంగాణకు ఉన్న గొప్ప చరిత్ర అంతా యాస భాషలోనే కన్పిస్తుంది. ఏ స్వార్థం లేని జీవన విధానం నుంచి వస్తున్న తెలంగాణ స్వచ్ఛమైన సంపద తెలంగాణ యాసభాష. తెలంగాణ భాష అందరికీ సులువుగా అర్థం అయ్యేలా ఉంటుంది. అందరినీ తనవారుగా చేరదీసే గొప్పతత్వం తెలంగాణ గడ్డది. అటువంటి తెలంగాణ గడ్డను హేళన, అవహేళనలతో ఆరు దశాబ్దాలుగా ఆగం చేస్తూ వచ్చారు. ఫలితంగా తెలంగాణ తరతరాల వారసత్వ సంస్కృతి, సాంప్రదాయాలు, తెలంగాణ అస్తిత్వాన్ని అంతా అణచివేయబడింది. ఆ అణచివేతను తట్టుకోలేకనే ఆత్మగౌరవ బతుకుల కోసం మా సంస్కృతి, సాంప్రదాయాలు, పాలన కోసం ఉవ్వెత్తున ఉద్యమం సాగింది. బలవంతంగా కలిపిన ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాలను కలిపి తెలంగాణ అస్తిత్వాన్ని కనమరుగు చేస్తున్న తరుణంలో అస్తిత్వ పోరాటం జరిగి పరాయి ఆధిపత్యానికి ఇడుపు కాయితం ఇచ్చి ఇప్పుడు స్వేచ్ఛగా తెలంగాణ ప్రపంచ దేశాలలో తన అస్తిత్వాన్ని చాటుకుంటుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా తెలంగాణ మీద ఇంకా కొందరి అవహేళనలు, వ్యంగ్యపు మాటలతో తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీయాలనే కుట్రలు రోజురోజుకు ఎక్కువే అవుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన తరువాత ఈ పుష్కర కాలంలో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు, తెలంగాణ యాస భాష, తెలంగాణ ఆత్మీయత ఎందరికో ఆదర్శంగా, ఆత్మీయంగా నిలుస్తున్నది. తెలంగాణకు పేరు ప్రఖ్యాతలు వచ్చే ప్రతీ సందర్భాన్ని అవహేళనతో చూడడం పరిపాటిగా మారిపోయింది. ఈ మధ్య తెలంగాణలో అనేక చిత్రాలు ఇక్కడి యాస భాషతో తీస్తున్నారు.

అలా తీసిన సినిమాలకు ప్రజలనుంచి విశేష స్పందన వస్తుంది. ఒకప్పుడు సినిమాల్లో తక్కువగాచేసి చూపిన యాస భాషనే ఇప్పుడు గొప్పగామారి సినీ ప్రపంచంలో ఓ ట్రెండ్‌ను సృష్టిస్తున్నాయి. అటువంటి తరుణంలోనే ఓ సాధారణ నటులతో 'ఇడుపు కాయితం' అనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న సందర్భంగా తెలంగాణ భాషను అగౌరపరిచేలా ఆంధ్రలో డబ్బింగ్ చేస్తారా అంటూ వ్యంగ్యపు చేష్టలతో తెలంగాణ భాష గౌరవాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. తెలంగాణ గడ్డ ఎంతో ఆత్మీయత కలిగినది. ఈ గడ్డకు చేరదీసే గొప్ప గుణమే తప్ప ఈసడించుకోవడం తెలియదు. అటువంటి తెలంగాణ భాషపట్ల చిల్లర వ్యాఖ్యలు చేయడం అంటే తెలంగాణ గడ్డను అవమానించడమే అవుతుంది. ఆరు దశాబ్దాలు తెలంగాణ భాష, యాష, బతుకు మీద, భవిష్యత్తు మీద దాడి చేశారు ఆంధ్రపాలకులు. అయినా తెలంగాణ గడ్డ తెగింపుతో అస్తిత్వాన్ని కాపాడుకొని మళ్లీ ఆత్మీయతను పంచుతూ గర్వంగా నిలబడుతుంది. అటువంటి తరుణంలో భిన్న రంగాలలో వస్తున్న మార్పులతోపాటు సినీ రంగంలో ఈ ప్రాంత ప్రజల ఆత్మీయత, ప్రేమానురాగాలకు అద్దం పట్టేలా సినిమాలు వస్తున్నాయి. అటువంటి సినిమాలను ప్రజలూ గొప్పగా ఆదరిస్తున్నారు. అందుకే పెద్ద పెద్ద డైరెక్టర్లు, నిర్మాతలు సైతం ముందుకు వచ్చి సినిమాలను నిర్మిస్తున్నారు. అటువంటి తరుణంలో తెలంగాణ భాషను అవహేళనగా మాట్లాడడం నిజంగా దౌర్భగ్యం. తెలంగాణ భాషను వెక్కిరించడం అంటే తెలంగాణ సమాజాన్ని చిన్నచూపు చూడడమే అవుతుంది. సమాజంలో నివసించే వ్యక్తులు ఆదరించే సంస్కృతి, సంప్రదాయాలు, భాషతో ముడిపడిన బంధం. మనుషులను పరస్పరం గౌరవించుకునే సంప్రదాయం. ఆత్మీయతకు తెలంగాణ పెట్టింది పేరు. మానవత్వం కలిగిన నేల. ఈ నేలలో ఒకసారి తమ వారిగా భావిస్తే తన పొత్తిళ్లలో దాచుకుని ప్రేమను పంచే గుణం గల నేల. అటువంటి తెలంగాణ నేల అనేకమైన సంప్రదాయాలకు, సంస్కృతి అద్దం పట్టే విధంగా ఉంటుంది. అటువంటి తెగువగల నేల తెలంగాణ యాసభాషలతో గొప్ప బలగాన్ని సంపాదిస్తుంది. విభిన్నమైన ఆధునికతతో దూసుకెళ్ళే దేశాలు తమ మాతృభాషను గౌరవిస్తాయి.

అందుకే మన దేశంలోనూ అభివృద్ధికి భాషను జోడించాలి. కానీ ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్లం లేకపోతే బతకడం కష్టమనే భావన ఏర్పరుస్తున్నారు. విదేశీ భాష అవసరమే కానీ అది ఉపాధి కోసమే అని గుర్తించుకోవాలి. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడక ముందు ఈ ప్రాంతం పేర్లను తెరమీద చూసుకునే అవకాశాలు తక్కువ. కానీ నేడు ఇక్కడి లోకేషన్లు, ఇక్కడి భాష కు, కిరీటం దక్కినట్లుంది. బలగం సినిమాలో కూడా ఇక్కడి సంప్రదాయాన్ని, సంస్కృతిని కళ్లకు కట్టినట్టు చూపారు. ప్రపంచంలో ఏ మూలన వెళ్లిన సంస్కృతి సంప్రదాయా లకు భారతదేశాన్ని గొప్పగా ఆదరిస్తారు. అంతటి విశిష్టమైన పేరు కలిగిన దేశంలో మన తెలంగాణలో మన భాషకు మరింత డిమాండ్ వచ్చేలా, ఆదరణ ఎప్పటికీ తగ్గకుండా ఉండకుండా ఉండేందుకు ఇటువంటి ప్రయోగాత్మకమైన చిత్రాలు రావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సంస్కృతి తరిగిపోకుండా కృషి చేయాలి. మాతృభాషను డిమాండ్ పెరిగేలా చేస్తున్నామంటే.. మన సంస్కృతి, సాంప్ర దాయాలకు మరింత ఆదరణ పెరిగేలా చేయడమే అని భావించాలి. తెలంగాణ ఉద్యమాన్ని గట్టిగా కదిలించింది మన సాహిత్యమే. అటువంటి మన సాహిత్యానికి పేరొస్తే మన తల్లిని మనం గౌరవిం చుకున్నట్టే. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు మన వారసత్వ సంపద ఆ సంపదను రాబోయే తరాలకు పంచుతూ.. మరింత డిమాండ్ పెంచేలా కృషి చేయాలి. అలాగే తెలంగాణ యాస పట్ల, భాష పట్ల విషం చిమ్మేవారు తలదించుకునేలా మన ప్రాంతం గౌరవాన్ని మరింత పెంచాలి.. తెలంగాణ సినీ రంగంలో ఇప్పుడిప్పుడే కొత్త వారికి అవకాశాలతో.. ముందుకు వస్తున్న సందర్భంలో వెకిలి చేష్టల మాటలు మాట్లాడి.. తెలంగాణ భాష గౌరవాన్ని తగ్గించేలా మాట్లాడేటోళ్ల నోళ్లు మూయించేలా అద్భుతమైన ప్రతిభను కనబరిచి మన భాషకు మరింత గొప్ప గౌరవాన్ని తెచ్చుకోవాలి..ఆ దిశగా సాహిత్యకారులు మరింత గొప్పగా కృషి చేయాలి. తెలంగాణ భాష అంటే ఆత్మీయతకు అద్దం.. అది అర్థం కాకపోవడం అంటే వారి అపరిపక్వతకు నిదర్శణంగా భావించాలి.

# క్రిప్టో వెంచర్లతో ట్రంప్ కుటుంబానికి కాసుల పంట




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత ఏడాది తన కుటుంబ క్రిప్టో వెంచర్ల ద్వారా 1.4 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయం పొందారు. ట్రంప్ మంగళవారం ప్రభుత్వ ఎథిక్స్ కార్యాలయానికి గత సంవత్సరపు ఆదాయ పత్రాలను సమర్పించారు. ట్రంప్ అవలంబించిన విధానాల కారణంగా డిజిటల్ ఆస్తులు ప్రయోజనం పొందాయని, వాటి నుంచే ఆయన తన ఆదాయంలో అధిక భాగాన్ని పొందారని ఆ పత్రాలను బట్టి తెలుస్తోంది. ట్రంప్, ఆయన కుమా రులు కలిసి స్థాపించిన క్రిప్టో వెంచర్ 'వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్' ద్వారా అధ్యక్షుడి కంపెనీలు దాదాపు 800 మిలియన్ డాలర్లు అందుకున్నాయి. ఈ ఆదాయాన్ని ట్రంప్ తన కుటుంబ సభ్యులతో పంచుకుంటారు. ఇందులో క్రిప్టో టోకెన్ల అమ్మకాల ద్వారా 520 మిలియన్ డాలర్లు, వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ వెంచర్ వ్యాపారంలోని వాటాల అమ్మకం ద్వారా 250 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయం సమకూరింది. ట్రంప్ అదృష్టాన్ని క్రిప్టో ఎలా మార్చేసిందో గణాంకాలు రుజువు చేస్తున్నాయి. ఉదాహరణకు ఏడాది క్రితం ట్రంప్ ఓ ప్రకటన చేశారు. వరల్డ్ లిబర్టీ టోకెన్ అమ్మకాల ద్వారా 57.35 మిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందని అందులో తెలిపారు. అయితే ఈ ఏడాది దాఖలు చేసిన నివేదికలో ఈ మొత్తం తొమ్మిది రెట్లు పెరగడం గమనార్హం. గత సంవత్సరం ట్రంప్ అధ్యక్షభవనంలో ప్రవేశించిన తర్వాత ఆయన కుటుంబం క్రిప్టో సంబంధిత ప్రాజెక్టుల నుంచి కనీసం 2.3 బిలియన్ డాలర్లు ఆర్జించిందని రాయిటర్స్ వార్తా సంస్థ ఇటీవల అంచనా వేసింది. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వెంటనే ట్రంప్ చేపట్టిన చర్యలు ఆయన కుటుంబ ఆదాయం ఇబ్బడిముబ్బడిగా పెరగడానికి దోహదపడ్డాయి. స్టేబుల్ కాయిన్ల కోసం ఫెడరల్ నిబంధనలను అమలు చేయడం మొదలు అమెరికా న్యాయ శాఖ, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ద్వారా ఈ రంగంపై పర్యవేక్షణను కుదించడం వరకూ?

పరిశ్రమకు ప్రయోజనం కలిగించే విధానాలు, కార్యక్రమాలను ట్రంప్ అమలు చేయడం ప్రారంభించారు. గత సంవత్సరం వివిధ మీడియా సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా ట్రంప్ కుటుంబానికి 80 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయం వచ్చింది. అలాగే కంపెనీ విదేశీ ప్రాపర్టీ డెవలపర్లకు తన పేరుతో లైసెన్సింగ్ ఇవ్వడం ద్వారా ట్రంప్‌కు 52 మిలియన్ డాలర్ల ఆదాయం లభించింది.

# బెంగళూరులోని క్వారీలో కార్మికులపై బండరాయి పడి ఏడుగురు మృతి



బెంగళూరు : బెంగళూరు శివార్లలోని మడపట్టణ గ్రామంలో ఉన్న ఒక రాతి క్వారీలో, మంగళవారం ఉదయం నలిగిన రాళ్లను లోడ్ చేస్తున్న ట్రాక్టర్ పై పెద్ద బండరాయి పడటంతో ఏడుగురు కార్మికులు మృతి చెందారు.

మరో ఐదుగురు గాయపడ్డారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. బెంగళూరు దక్షిణ తాలూకాలోని ఒక స్టోన్ క్రషర్ యూనిట్‌లో ఈరోజు ఉదయం సుమారు 7:30 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. కార్మికులు వారి పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. కాగా, పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ క్వారీలో సుమారు 20 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో బీహార్, కర్ణాటకలోని యాద్గిర్ జిల్లాకు చెందిన వలస కార్మికులే పని చేస్తున్నారు. వారు పనిచేస్తున్న సమయంలో 40 అడుగుల ఎత్తుకంటే పైనుండి ఓ పెద్ద బండరాయి వారిపై పడింది. ఈ సమయంలో తమిళనాడుకి చెందిన గోపి అనే కార్మికుడు తృటిలో ప్రాణాలతో బయటపడ్డాడు. కొంతమంది కార్మికులు ఆ పెద్ద బండరాయిని అక్కడి నుంచి కదిలించి వేరు చేయడానికి ప్రయత్నించే సమయంలో ఒక్కసారిగా దొర్లుకుంటూ జారి కింద పడిపోయింది. పైనున్న కార్మికులు ఆ పెద్ద బండరాయిని కదిలిస్తున్నట్లు తమకు ముందే చెబితే.. ఇంత ప్రాణ నష్టం జరిగి ఉండేది కాదని గోపి విలేకరులకు చెప్పాడు. ఈ ఘటనలో ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని చికిత్స కోసం రాజరాజేశ్వరి ఆసుప్రతికి తరలించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం.. ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలను వెలికి తీసేందుకు రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. సమాచారం అందిన వెంటనే తావరెకెరె పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇంకా చాలామంది గల్లంతయ్యారని.. బహుశా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఈ క్వారీ ఆనందస్వామి అనే వ్యక్తికి చెందినది. ఈ ఘటనలో మృతి చెందినవారు అక్కడే ఏడాదికి పైగా కూలీలుగా పనిచేస్తున్నారు. వారు క్రషర్ యూనిట్ సమీపంలోని తాత్కాలిక నివాసంలో ఉంటున్నట్లు సమాచారం. ఈ ప్రమాదం జరిగిన వెంటనే క్వారీ యజమానిని విచారించడానికి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ముంబయిని ముంచెత్తిన వర్షం మూడు రాష్ట్రాల్లో 9 మంది మృతి...




ముంబయి: దేశ ఆర్థిక రాజధాని ముంబయిని వరసగా రెండోరోజూ భారీ వర్షం ముంచెత్తింది. 24 గంటల్లో నగరంలోని పలుచోట్ల 100 మిల్లీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. ట్రాఫిక్ స్తంభించిపోయింది.

మూడు విమానాలను దారి మళ్లించారు. పాల్ఘర్ ప్రాంతానికి రెడ్ అలర్ట్ జారీ అయింది. గురువారం అక్కడి విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ఠాణె, పాల్ఘర్, ముంబయి మెట్రోపాలిటన్ ప్రాంతాల్లో విస్తారంగా కురిసిన వానల ధాటికి అనేక ప్రాంతాలు నీటమునిగాయి. మహారాష్ట్రలోని పలు ప్రాంతాలతోపాటు దక్షిణ బెంగాల్‌లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలో వానల కారణంగా వేర్వేరు ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు ఉత్తర్‌ప్రదేశ్‌లో పిడుగుపాటుకు ప్రాణాలు కోల్పోయారు. ఎండలతో అల్లాడిపోతున్న పంజాబ్, హరియాణాలకు వానలు కాస్త ఊరటనిచ్చాయి. ఉత్తరాఖండ్‌లో నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించి వానలు కురుస్తుండటంతో దేహ్రాదూన్ సహా కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని మండీ జిల్లాలో భారీ వానలు కురుస్తున్నాయి. శిమ్లా, మనాలీ, ధర్మశాల తదితర ప్రాంతాల్లో పలు రోడ్డుమార్గాలు మూసివేశారు. వానలతో అల్లాడిపోతున్న అరుణాచల్‌ప్రదేశ్‌ను అన్నివిధాలా ఆదుకుంటామని కేంద్రం హామీ ఇచ్చింది.

# న్యూక్లియర్ ఫ్యూజన్ టెక్నాలజీలో చైనా పురోగతి



న్యూక్లియర్ ఫ్యూజన్ టెక్నాలజీలో చైనా పెద్ద పురోగతిని సాధించింది. 'కృత్రిమ సూర్యుడి' కోసం ఆ దేశ శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే అతిపెద్ద సూపర్‌కండక్టింగ్ అయస్కాంతాన్ని సృష్టించారు. భవిష్యత్తులో ఫ్యూజన్ శక్తిని అభివృద్ధి చేయడానికి ఇది సహాయపడు తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాగా దీని పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. 'కృత్రిమ సూర్యుడు' అనేది సూర్యుడిలా శక్తిని సృష్టించడానికి ప్రయత్నించే ఒక యంత్రం.

ఇది చాలా వేడి వాయువును, లేదా ప్లాస్మాను సృష్టించి, దానిని నియంత్రించడం ద్వారా శక్తిని ఉత్పత్తి చేయడానికి ప్రయత్నిస్తుంది. ఈ పద్ధతిని న్యూక్లియర్ ఫ్యూజన్ అంట ?రు. ఈ టెక్నాలజీ విజయవంతమైతే, భవిష్యత్తులో దీనిని ఉపయోగించి పెద్ద మొత్తంలో స్వచ్ఛమైన శక్తిని ఉత్పత్తి చేయవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# మెట్రోపై అప్ డేట్...



**హైదరాబాద్,** : హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్టు కేంద్ర కేబినెట్ అనుమతుల కోసం సిద్ధమవుతుండగా.. రెండు నెలల్లోగా తొలిదశ స్వాధీన ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎఖీఈఅ రుణం నిలిచిపోవడంతో, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ వంటి ప్రత్యామ్నాయ బ్యాంకింగ్ సంస్థల ద్వారా రూ. 13,527 కోట్ల రుణ సమీకరణకు హెచ్ఎంఆర్ కసరత్తు చేపట్టింది. నిర్ణయించిన గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయడంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. కాగా, కొత్తగా రాష్ట్ర ప్రభుత్వ పలు మార్గాల్లో మెట్రోను ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ అనుమతుల ప్రక్రియ వేగవంతమైంది. రానున్న రెండు నెలల్లో ఈ అంశాన్ని కేంద్ర క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి స్పష్టం చేసింది. అయితే, అప్పటిలోగా మెట్రో తొలిదశ స్వాధీన ప్రక్రియను పూర్తి చేయాలని తేల్చిచెప్పింది. ఢిల్లీలో గత వారం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ ఎండీ సమావేశమయ్యారు. తొలిదశ స్వాధీనంలో జాప్యం, రెండోదశ అనుమతుల్లో ఆలస్యం వల్ల ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను రాష్ట్ర అధికారులు ఈ భేటీలో వివరించారు. తొలిదశతో రెండోదశను ముడిపెట్టవద్దని కోరినప్పటికీ, రెండు దశల అనుసంధానానికి స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు లిఖితపూర్వకంగా తెలిపారు. తొలిదశ స్వాధీన ప్రక్రియ మే నెలాఖరు నాటికే ముగియాల్సి ఉన్నప్పటికీ, ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందవలసిన రూ. 13,527 కోట్ల రుణ మంజూరు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో జాప్యం జరుగుతోందని అధికారులు తెలిపారు. కేంద్రం నుంచి ఎన్వోసీ రాకపోవడంతో ఈ నిధులు విడుదల కాలేదన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి గతంలో ఢిల్లీ పర్యటనలు, కేంద్ర మంత్రులతో చర్చల అనంతరం తొలిదశ విలువ నిర్ధారణకు, నూతన రుణాల సేకరణకు ఎస్‌బీఐ క్యాప్స్‌ను కన్సల్టెంట్‌గా నియమించాలని నిర్ణయించారు. అయితే, ఆ తర్వాత నెలన్నర రోజులుగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అధికారులు కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. రెండు నెలల్లోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలంటే నూతన రుణ సమీకరణ కీలకం కానుంది. ఎఖీఈఅ తప్పుకున్నట్లు కేంద్రం సంకేతాలు ఇవ్వడంతో జైకా తరహాలోనే 3.5 శాతం వడ్డీ రేటుకు కొత్తగా ాఃఎ, ఎఅఎఅఎ వంటి ప్రముఖ బ్యాంకింగ్ సంస్థల ద్వారా రుణం సమకూర్చుకునే మార్గాలపై హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ కసరత్తు ప్రారంభించింది. రుణమిచ్చే సంస్థల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఏజెన్సీని నియమించే ఆలోచనలో ఉంది. గతంలో ఎఖీఈఅతో ఒప్పందానికి ఆరు నెలలకు పైగా సమయం పట్టగా.. ఇప్పుడు కేవలం రెండు నెలల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయడం క్లిష్టతరమని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇదే అంశంపై హైదరాబాద్‌లో మంగళవారం జరగాల్సిన కీలక బోర్డు సమావేశం వివిధ కారణాలతో వాయిదా పడింది. కాగా, ప్రస్తుతం ఎల్బీనగర్– మియాపూర్, నాగోల్– రాయదుర్గం, ఎంజీబీఎస్– పరేడ్ గ్రౌండ్స్ మధ్య మూడు మార్గాల్లో మెట్రో పరుగులు పెడుతుండగా.. కొత్తగా ఎంజీబీఎస్– చంద్రాయన్ గుట్ట, శంషాబాద్, ఎల్బీనగర్– హయత్ నగర్, సికింద్రాబాద్–మేడ్చల్ వరకు మెట్రో ప్రతిపాదనలు ఉన్నాయి.

# పంజాబ్ పై కమలం గురి

**ఛండీఘడ్,** : పంజాబ్‌లో గతంలో నిరాశాజనకంగా ఉన్న ఫలితాలను పక్కనబెట్టి, బీజేపీ ఇప్పుడు పూర్తి ఆత్మవిశ్వాసంతో అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం రెండు సీట్లతో నాలుగో స్థానంలో నిలిచిన పార్టీ, వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నంబర్ వన్‌గా ఎదగాలని సన్నద్ధమవుతోంది. ఇది కేవలం ఆశావాదం కాదు, సంస్థాగతంగా, సామాజికంగా బలపడేందుకు చేస్తున్న క్రమబద్ధమైన ప్రయత్నం. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 4 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం 18 శాతం ఓట్లు సాధించింది. ఈ తేడాను గమనించిన బీజేపీ నాయకత్వం, అసెంబ్లీ ఎన్నికల్లో కనీసం 25 శాతం ఓట్లు సాధించగలిగితే అధికారం సాధ్యమని అంచనా వేస్తోంది. వచ్చే ఎన్నికల్లో నాలుగు పార్టీల మధ్య తీవ్ర పోటీ ఉండనుంది కాబట్టి, ఇది బీజేపీకి అనుకూలంగా మారే అవకాశం ఉంది. ఆరు నెలల్లో రెండుసార్లు పంజాబ్‌ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యూహానికి కేంద్ర బిందువుగా మారారు. ఫిబ్రవరిలో డేరా సచ్చండ్ సందర్శన చేశారు. ఈ శ్రమాన్ని సందర్శించిన తొలి ప్రధాని మోదీనే. జూలైలో రవిదాస్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించడం. రెండు చర్యలు ఒకే లక్ష్యంతో ఉన్నాయి. రవిదాసీలు, దళితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీ ప్రభావాన్ని పెంచడం. రవిదాస్ పేరుతో రైలు ప్రారంభం, రవిదాసీ సమాజానికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం వ్యూహాత్మకమైనది. పంజాబ్‌లో మాజా, మాల్వా, దువా అనే మూడు ప్రధాన భౌగోళిక ప్రాంతాలున్నాయి. మాజా కాంగ్రెస్‌కు, మాల్వా ఆప్‌కు బలమైన ప్రాంతాలు. దువా ప్రాంతంలోని 24 నియోజకవర్గాల్లో దళితులు ముఖ్యంగా రామగడియాలు, రవిదాసీలు ఎక్కువగా ఉన్నారు. ఈ ప్రాంతంలోనే మోదీ పర్యటనలు కేంద్రీకృతమయ్యాయి. దళిత ఓటర్లను ఆకర్షించడం ద్వారా బీజేపీ తన ఓటు బేస్‌ను విస్తరించాలని చూస్తోంది. జూలై పర్యటనలో ప్రధాని తేజాసింగ్ సముంద్రి వంటి సిక్కు సంస్కర్త గురించి ప్రస్తావించడం కూడా ముఖ్యమైనది. సిక్కు సమాజంలోని ఒక వర్గం ఆయనను మరచిపోయినా, ఆయన నాయకత్వంలో జరిగిన ఉద్యమాలను గుర్తు చేయడం ద్వారా బీజేపీ సిక్కుల్లోనూ మంచి




సంబంధాలు ఏర్పరచుకోవాలని ప్రయత్నిస్తోంది. దళితులు + సిక్కు సంస్కరణవాదులు అనే కలయిక ద్వారా విస్తృతమైన సామాజిక మద్దతు సాధించాలనేది ఉద్దేశం. బీజేపీ కార్యకర్తలు నియోజకవర్గాల వారీగా జనాభా, చారిత్రక నేపథ్యం, సామాజిక సంబంధాలు, బీజేపీకి ఉన్న అడ్డంకులను వివరంగా అధ్యయనం చేస్తున్నారు. జర్నలిస్టులు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, మేధావులు, మాజీ రాజకీయ నాయకులు, బ్యూరోక్రాట్లు, సామాజిక నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇటీవల లవ్‌లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీకి చెందిన అశోక్ కుమార్ మిత్తల్, రాఘవ్ చెద్దా వంటి నాయకులు బీజేపీలో చేరడం ఈ ప్రక్రియకు మరింత బలం చేకూర్చింది. బెంగాల్‌లో అనుసరించిన సంస్థాగత వ్యూహాలను ఇక్కడ కూడా అమలు చేయాలని యోచిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందిపంజాబ్ సరిహద్దు రాష్ట్రం కావడం, మిగిలిన సరిహద్దు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉండడం ఈ ప్రయత్నానికి అదనపు ప్రేరణ. అయితే ఆప్ మాల్వాలో, కాంగ్రెస్ మాజాలో బలంగా ఉన్నాయి. స్థానిక సమస్యలు, ప్రాంతీయ రాజకీయాలు బీజేపీ ముందు సవాళ్లుగా ఉన్నాయి. దళిత ఓటర్లను ఆకర్షించడం ద్వారా ఈ సవాళ్లను అధిగమించాలని బీజేపీ భావిస్తోంది. మొత్తంమీద బీజేపీ ఇప్పుడు చేస్తున్నది కేవలం ఎన్నికల ప్రచారం కాదు. ఇది దీర్ఘకాలిక సంస్థాగత విస్తరణ, సామాజిక సమీకరణ, మరియు వ్యూహాత్మక ఓటర్ టార్గెటింగ్ కలయిక.

# సిటీలో మరో 2 ఫ్లైఓవర్లు!



**హైదరాబాద్,** : హైదరాబాద్ నగరవాసులకు ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి విముక్తి కల్పించేందుకు జీహెచ్ఎంసీ కీలక ప్రాజెక్టులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముసారాంబాగ్ బ్రిడ్జి, సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలు తుది దశకు చేరుకోగా.. వచ్చే నెలలోనే ఇవి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు నెక్లెస్ రోడ్–బేగంపేట్ ఆర్వోబీ, రసూల్‌పురా ఫ్లైఓవర్ వంటి కొత్త ప్రాజెక్టులకు కూడా రంగం సిద్ధమైంది. రూ. 600 కోట్లకు పైగా అంచనా వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ కీలక ప్రాజెక్టులు పూర్తయితే నగరంలో రద్దీ ప్రాంతాల ప్రయాణం మరింత సులభం కానుంది. హైదరాబాద్ నగరంలో నగరంలోని వాహనదారులకు తీపి కబురు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన కీలక ప్రాజెక్టులు తుది దశకు చేరుకున్నాయి. ఇప్పటికే నగరంలోని చాలా ప్రాంతాల్లో అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు, కొత్త స్కైవాక్‌లు అందుబాటులోకి రాగా.. రద్దీ ప్రాంతాల్లో రాకపోకలను సులువు చేసేలా నిర్మిస్తున్న రెండు ప్రధాన ప్రాజెక్టులు వచ్చే నెలలోనే అందుబాటులోకి రానున్నాయి. మరో రెండు కొత్త ప్రాజెక్టులు సైతం త్వరలోనే పట్టాలెక్కనున్నాయి. ఇప్పటికే మూసారాంబాగ్ బ్రిడ్జి, సైదాబాద్ నుంచి సంతోష్‌నగర్ వైపు నిర్మించిన స్టీల్ బ్రిడ్జి పనులు చివరి దశకు చేరుకోగా, జీహెచ్ఎంసీ వీటిని ఆగస్టులోనే ప్రారంభించేందుకు వేగంగా కసరత్తు చేస్తోంది. కేవలం రూ. 52 కోట్ల వ్యయంతో 6 లేన్లతో 220 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పుతో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న ముసారాంబాగ్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే.. అంబర్‌పేట్ ? మలక్‌పేట్ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తొలగిపోనున్నాయి. అలాగే, చంచల్‌గూడ ప్రింటింగ్ ప్రెస్ నుంచి సంతోష్‌నగర్ వరకు రూ. 620 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న భారీ స్టీల్ బ్రిడ్జి కోసం పాతబస్తీ ప్రజలు ఆరేండ్లుగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జికి సంబంధించి ర్యాంపులు, సైడ్ వాల్స్, విద్యుద్దీకరణ వంటి ఫినిషింగ్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. 3.32 కిలోమీటర్ల పొడవు, 85 పిల్లర్లతో రూపుదిద్దుకున్న ఈ స్టీల్ బ్రిడ్జి పూర్తయితే.. సైదాబాద్, సంతోష్‌నగర్, చంచల్‌గూడ, ఐఎస్ సదన్, చంపాపేట్ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు పూర్తిగా తీరనున్నాయి. నగరంలో వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ కొత్తగా మరో రెండు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. రూ. 152 కోట్ల వ్యయంతో నెక్లెస్ రోడ్ సంజీవయ్య పార్కు నుంచి బేగంపేట్ వరకు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదించగా.. దీనికి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ ఆర్వోబీ అందుబాటులోకి వస్తే ట్యాంక్ బండ్ మీదుగా బేగంపేట్ వైపు వెళ్లేవారి ప్రయాణం మరింత సులభం కానుంది. అంతేకాకుండా రసూల్‌పురాలో రూ. 48.14 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లేన్ల బయో డైవర్షనల్ ఫ్లైఓవర్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా ఇప్పటికే పూర్తయిందని, త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే నిర్మించిన ముసారాంబాగ్ ఫ్లైఓవర్‌తో పాటు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిలతో పాటు కొత్త ఫ్లైఓవర్, ఆర్వోబీలు అందుటాటులోకి వస్తే వాహనదారుల ట్రాఫిక్ చిక్కులు తీరిపోనున్నాయి.

# జెన్ జీ జపంలో గులాబీ!



**హైదరాబాద్,** : తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేస్తోంది. ఇప్పటిదాకా గ్రామీణ ఓటర్లు, రైతాంగ సమస్యలు, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోళ్ల చుట్టూనే తమ రాజకీయ వ్యూహాలను తిప్పిన ఃఖీ, ఇప్పుడు రూట్ మార్చింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో యువత, నిరుద్యోగులే లక్ష్యంగా ఒక పక్కా పొలిటికల్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తోంది. తాజాగా హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ సదస్సు' బీఆర్ఎస్ రాబోయే రాజకీయ కార్యాచరణకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. ఊహించని స్థాయిలో తరలివచ్చిన యువత, ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ అమలుపై వ్యక్తం చేసిన నిరసన ప్రభుత్వంపై ఎంతటి అసంతృప్తి ఉందో స్పష్టం చేసింది. ఈ జనాగ్రహాన్ని క్యాచ్ చేస్తూ, నిరుద్యోగ సమస్యనే రాబోయే రోజుల్లో తమ ప్రధాన రాజకీయ అస్త్రంగా మార్చుకోవాలని బీఆర్ఎస్ డిసైడ్ అయింది. ఈ వ్యూహంలో అత్యంత ఆసక్తికరమైన అంశం? జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను స్థానిక రాజకీయాలకు కేటీఆర్ జోడించిన తీరు! ఇటీవల నేపాల్‌లో యువత చేపట్టిన 'జెన్ జీ మూవ్‌మెంట్' సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సరిగ్గా ఇదే పాయింట్‌ను కేటీఆర్ తన డిజిటల్ వ్యూహంలో భాగం చేసుకున్నారు. పది నెలల క్రితం తాను చేసిన ఒక ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ "ప్రభుత్వాలు జెన్ జీ, యువత ఆకాంక్షలను నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో ప్రపంచ పరిణామాలే నిదర్శనం" అని పేర్కొన్నారు. నిరుద్యోగ తిరుగుబాటును తాను ముందే ఊహించాననే చర్చకు ఇది గట్టి పునాది వేసింది. బీఆర్ఎస్ కొత్త స్ట్రాటజీ వెనుక కొన్ని ముఖ్యమైన అంశాలున్నాయి. కేవలం పల్లెలు, రైతులకే పరిమితం కాకుండా పట్టణాల్లోని గ్రాడ్యుయేట్లు, విద్యార్థులు, ఉద్యోగార్థులను తమ వైపు తిప్పుకునే స్కెచ్ ఉంది. గ్రూప్ ఎగ్జామ్స్ రద్దు, నోటిఫికేషన్ల లీకేజీలు, నియామకాల జాప్యం వంటి అంశాలపై నిరుద్యోగుల్లో ఉన్న ఆక్రోశానికి నాయకత్వం వహించడం ద్వారా వాళ్లకు తాము అండగా ఉన్నామనే భరోసా కల్పిస్తున్నారు. సోషల్ మీడియాలో నిమిషాల్లో ట్రెండ్స్ మార్చే తాజా తరం మద్దతు కూడగట్టడం ద్వారా క్షేత్రస్థాయిలో పెను మార్పులు తీసుకురావాలనేది దీని వెనుక ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ నిరసనలు, యువజన సదస్సులు నిర్వహించేందుకు బీఆర్ఎస్ బ్లూప్రింట్ సిద్ధం చేస్తోంది. గతంలో సాధించిన రైతాంగ పోరాట అనుభవానికి, ఇప్పుడు యువత ఉద్రేకాలను జతచేసి భవిష్యత్తులో ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి పెంచడమే కేటీఆర్ ప్రధాన లక్ష్యం. అయితే, కేవలం అధికార పక్షాన్ని విమర్శించడమే కాకుండా, తాము మళ్లీ వస్తే యువత సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపుతామో నమ్మించడమే బీఆర్ఎస్ ముందున్న అసలైన సవాలు. మరి కేటీఆర్ ప్రయోగించిన ఈ జెన్ జీ కార్డ్ ఏ స్థాయిలో వర్కవుట్ అవుతుందో, గులాబీ దళానికి పూర్వవైభవం తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాల్సిందే!


# ఉప్పొంగిన కాగ్నానది

వికారాబాద్ : ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు తాండూరు ప్రాంత ప్రజలకు ఊరటనిచ్చాయి. ఎండిపోయి వెలవెలబోయిన కాగ్నానది ఇప్పుడు ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఈ నీటి ప్రవాహం రైతుల్లో కొత్త ఆశలను నింపగా... తాండూరు పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనాన్ని అందించింది. మరోవైపు అక్రమ ఇసుక రవాణాకు కూడా తాత్కాలికంగా బ్రేక్ పడింది. .ఎగువ ప్రాంతాల్లో కురిసిన కుండపోత వర్షాలతో కాగ్నానది పరవళ్లు తొక్కుతోంది. కొద్ది రోజుల క్రితం వరకు ఇసుక మేటలతో కనిపించిన నది... ఇప్పుడు జలకళను సంతరించుకుంది. నదిలోకి భారీగా నీరు చేరడంతో పరివాహక ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలు పెరిగి బోర్లు, బావుల్లో నీటి మట్టం మెరుగుపడుతుందని, రాబోయే సాగు సీజన్‌కు ఈ నీరు ఎంతో ఉపయోగపడుతుందని అన్నదాతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక తాండూరు పట్టణ ప్రజలకు కూడా ఈ ప్రవాహం ఊరటనిచ్చింది. తాగునీటి వనరులకు నీరు చేరడంతో కొంతకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనం లభించనుంది. మరోవైపు కాగ్నానదిలో నీటి ఉద్ధృతి పెరగడంతో అక్రమ ఇసుక తవ్వకాలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రతిరోజూ ఇసుక కోసం నదిలోకి వచ్చే ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు నీటి ప్రవాహం కారణంగా వెనుదిరిగాయి. దీంతో ఇసుక మాఫియా కార్యకలాపాలకు తాత్కాలికంగా చెక్ పడినట్లైంది. స్థానికులు మాత్రం ఇదే తరహాలో వర్షాలు కొనసాగి కాగ్నానది ఎప్పటికప్పుడు నీటితో కళకళలాడాలని, చెరువులు, కుంటలు నిండిపోవాలని, రైతులకు పుష్కలంగా సాగునీరు అందాలని కోరుకుంటున్నారుప్రకృతి వరంగా వచ్చిన ఈ నీరు రైతుల్లో కొత్త ఆశలను చిగురింపజేయడమే కాకుండా... తాండూరు ప్రజలకు తాగునీటి ఊరటను అందించింది. అదే సమయంలో అక్రమ ఇసుక రవాణాపై కూడా తాత్కాలికంగా అడ్డుకట్ట వేసింది. కాగ్నానదిలో ప్రవాహం మరికొన్ని రోజులు కొనసాగుతుందా లేదా అన్నది రానున్న వర్షాలపై ఆధారపడి ఉంది.

# తిట్టు తిట్టించు...

# తెలంగాణలో నయా రాజకీయం

**హైదరాబాద్, జూలై30 :** తెలంగాణలో రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శల స్థానాన్ని ఇప్పుడు పచ్చి బూతులు, తీవ్రమైన వ్యక్తిగత దూషణలు ఆక్రమిస్తున్నాయి. శనివారం ఉదయం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన నిరుద్యోగుల సదస్సు ఇందుకు తాజా ఉదాహరణగా నిలిచింది. ఈ సమావేశంలో నిరుద్యోగుల సమస్యలను పక్కనబెట్టి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో తిట్లందుకున్నారు. ఇక దీనికి ప్రతిగా సాయంత్రం వేదికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అదే స్థాయిలో విరుచుకుపడ్డారు. నువ్వెంత.. నీ బిశాదెంత.. నీ జాతెంత. నీ జాతి మా ప్రజా పాలన మీద శాపనార్థాలు పెడ్తదా. అంటూ సీఎం కౌంటర్ ఇచ్చారు. రాజకీయాల్లో విధానపరమైన విమర్శలు సహజం. కానీ, ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా సాగుతున్న ఈ తిట్ల పురాణం రాను రాను పౌర సమాజానికి, సామాన్య ప్రజలకు సైతం తీవ్ర అసహ్యం కలిగిస్తోంది. నిరుద్యోగ సంగ్రామ సభ పెట్టిన కేటీఆర్ కొంత మందియువతతో మాట్లాడించారు. వారు రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత బూతులు తిట్టడానికే తమ సమయం కేటాయించారు. ఇందులో మహిళలు కూడా ఉన్నారు. ఇలా ఓ ముఖ్యమంత్రిని ఉద్దేశపూర్వకంగా తిట్టించడం.. దాన్ని కేటీఆర్ ఆస్వాదించడం ఏ మాత్రం సమర్థనీయంగా లేదు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ తిట్ల పురాణాన్ని ఊరికే వదిలేయడం లేదు. తనపై వస్తున్న విమర్శలను, దూషణలను ఆయన అత్యంత తెలివిగా ఒక పక్కా పొలిటికల్ అస్త్రంగా మలచుకుంటున్నారు. తనను తిడుతున్న ప్రతి సందర్భాన్ని పరోక్షంగా ఒక సామాజిక అంశంగా మారుస్తూ, తెలంగాణ సమాజంలో గత పాలకుల సామాజికవర్గం పై సహజంగా ఉండే కొన్ని వర్గాల వ్యతిరేకతను మరింత పెంచడానికి వాడుకుంటున్నారు. తెలంగాణను పదేళ్లు దోచుకున్న ఒక నిర్దిష్ట జాతి శక్తులు.. ఇప్పుడు పేదల ప్రజా పాలనపై శాపనార్థాలు పెడుతున్నాయి అనే నేరేటివ్‌ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని రేవంత్ అమలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ జాతి, జాతెంత అనే వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నమైన చర్చ నడుస్తోంది.



రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ కుటుంబ సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతుంటే.. గతంలో కేసీఆర్, కేటీఆర్ ప్రతిపక్ష నేతలను లఫంగి, సన్నాసి అంటూ సంబోధించినప్పుడు లేని సంస్కారం ఇప్పుడెందుకు గుర్తుకొచ్చిందని కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ కౌంటర్లు ఇస్తున్నారు. ఈ సోషల్ మీడియా వార్‌తో రాష్ట్రంలో పొలిటికల్ డిస్కషన్ పూర్తిగా పక్కదారి పట్టి, కేవలం కుల సమీకరణాలు, ఈగో క్లాషెస్ చుట్టూనే తిరుగుతోంది. ఇది ఆ పార్టీలకు ఎలాంటి మేలు చేయదు. మౌన రాజకీయాలు చేస్తున్న మల్లారెడ్డి తెలంగాణ రాజకీయాల్లో సీనియర్ నేత, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని లక్ష్యంగా చేసుకుని సొంత పార్టీ సోషల్ మీడియా విభాగాలు ఒక్కసారిగా దాడికి దిగడం ఇప్పుడు రాష్ట్ర పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రజాకవి అందెశ్రీకి సంబంధించిన ఒక అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మల్లారెడ్డి ఒకే వేదికను పంచుకున్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వేదికపై నుంచే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో రాజకీయ విమర్శలు గుప్పించారు. అయితే, రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నప్పుడు పక్కనే ఉన్న మల్లారెడ్డి వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదని, కనీసం నిరసన కూడా తెలపకుండా మౌనంగా ఉండిపోయారనేది గులాబీ శ్రేణుల ప్రధాన ఆగ్రహం.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ అంశంపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్

### -తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అత్యవసర ఆదేశాలు

### - రైతుల తరఫున ఢిల్లీ వరకు పోరాటం చేసిన షాద్ నగర్ బీజేపీ నేతల చొరవ ఫలితం

రంగారెడ్డి : కొత్తూర్ మండలం సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత జీహెచ్ఎంసీ ఘన వ్యర్థాల నిర్వహణ (ాచిఓ) కేంద్రం ఏర్పాటుపై జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ (ఔఊఅ) స్పందించింది. సిద్ధాపూర్ గ్రామానికి చెందిన పట్నం సురేష్ సమర్పించిన ఫిర్యాదును పరిశీలించిన కమిషన్, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూకు అధికారిక లేఖ పంపింది. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం, ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ వల్ల షెడ్యూల్డ్ కులాల కుటుంబాలు, చిన్న రైతుల భూములు, జీవనోపాధి, ఆరోగ్యం, రాజ్యాంగ హక్కులు దెబ్బతినే అవకాశం ఉందని కమిషన్ పేర్కొంది. ఈ అంశం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్‌చందర్ సంతకంతో జారీ చేసిన లేఖలో, సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే విచారణ అనంతరం తీసుకున్న చర్యలు, సంబంధిత ఆధారాలతో కూడిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్ (ఏటీఆర్)ను 15 రోజుల్లోగా కమిషన్‌కు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. బీజేపీ నేతల చొరవతో ఢిల్లీ వరకు రైతుల పోరాటం సిద్ధాపూర్ రైతుల సమస్యను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో బీజేపీ షాద్‌నగర్ సీనియర్ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య కీలక పాత్ర పోషించారు. రైతులకు అండగా నిలిచి, వారిని ఢిల్లీకి తీసుకెళ్లి జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను కలిసి సమస్యను వివరించేలా సహకరించారు. వారి చొరవ, సమన్వయం ఫలితంగానే కమిషన్ వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక కోరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ లేఖ ప్రతులను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రధాన కార్యదర్శి, జీహెచ్ఎంసీ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శికి కూడా పంపినట్లు లేఖలో పేర్కొన్నారు.

# అభిజిత్ పెళ్లి చేసుకుంటమంటూ మహిళలు క్యూ




**న్యూఢిల్లీ,** : నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీక్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంతోకాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పేరు దేశం మొత్తం మార్మోగిపోతోంది. దీంతో అతడితో పెళ్లి కోసం చాలా మంది అమ్మాయిలు క్యూకడుతున్నారు. స్వయంగా ఈ విషయాన్ని ఆయన తల్లి వెల్లడించారు. ఆందోళనల తర్వాత తమ కుమారుడికి వస్తున్న మ్యారేజ్ ప్రపోజల్స్ మరింత పెరిగాయని అభిజీత్ తల్లి అనితా దీప్కే తెలిపారు. తన కుమారుడు ఇంటికి వచ్చాక వివాహ విషయమై మాట్లాడి, తుది నిర్ణయం అతడికే వదిలిపెడతామని ఆమె చెప్పారు. గత రెండేళ్ల నుంచి తన కుమారుడికి పెళ్లి ప్రతిపాదనలు వస్తున్నాయి కానీ, అతడి చదువు పూర్తయి ఆర్థికంగా స్థిరపడే వరకూ చేసుకోనని చెప్పాడని అన్నారు.'మా అబ్బాయికి కొంతకాలంగా పెళ్లి సంబంధాలు వస్తూనే ఉన్నాయి. గత రెండేళ్లుగా చాలా మంది వచ్చి అడుగుతున్నారు.. కానీ, చదువు పూర్తి చేసి, ఆర్థికంగా స్థిరపడిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని చెప్పాడు" అని అనిత దీప్కే పేర్కొన్నారు. నీట్ వ్యతిరేక ఆందోళనల సమయంలో టైఫాయిడ్ బారినపడినా.. అభిజీత్ దీప్కే మాత్రం ఫ్లూయిడ్స్ ఎక్కించుకుని ఉద్యమాన్ని నడిపించారు. ప్రస్తుతం టైఫాయిడ్ నుంచి అతడు కోలుకుంటున్నారు.ఇదిలా ఉండగా, ప్రభుత్వం హామీలు ఇచ్చినప్పటికీ విద్యార్థులు ఇప్పటికీ పోలీసుల వేధింపులను ఎదుర్కొంటున్నారని దీప్కే ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆరోపించారు. ఈ వేధింపులు కొనసాగితే తిరిగి మేము వీధుల్లోకి వస్తామని ఆయన హెచ్చరించారు. "విద్యార్థులపై పోలీసుల వేధింపులు కొనసాగితే, కాక్రోచ్ జనతా పార్టీ త్వరలో భారీ శాంతియుత నిరసనతో స్పందిస్తుంది.. ప్రభుత్వం విద్యార్థులను లక్ష్యంగా చేసుకోవడం, వారిపై వేధింపులు ఆపాలి" అని దీప్కే స్పష్టం చేశారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, నిరసనకారులపై ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, ప్రతీకార చర్యలకు పాల్పడబోమని, పరీక్షా సంస్కరణలను పరిశీలిస్తామనే హామీ సహా తమ కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించడంతో శనివారంజంతర్ మంతర్ వద్ద తన 36 రోజుల ఆందోళనను సీజేపీ విరమించింది. అయితే, అరెస్ట్ చేసిన నిరసనకారులను తక్షణమే విడుదల చేయాలని, వారిపై కేసులు ఉపసంహరించి, కొత్తగా ఎటువంటి ఎఫ్ఐఆర్‌లు నమోదుచేయబోమని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాలని సీజేపీ తాజాగా డిమాండ్ చేసింది. ఒకవేళ, తమకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయకుంటే ఉద్యమం మళ్లీ ప్రారంభిస్తామని హెచ్చరించింది.ఆందోళనకు సంబంధించిన పలు ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సాకుగా చూపి, ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకుంటామని ఇచ్చిన హామీ నుంచి తప్పించుకోవడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించి సీజేపీ.. మరో దేశవ్యాప్త నిరసన తప్పదని హెచ్చరికలు చేసింది. "పూర్తి జవాబుదారీతనం"నిర్ధారణ అయ్యే వరకూ తమ ఆందోళనను విరమించుకోబోమని పేర్కొంది. జులై 20 నాటి నిరసన సందర్భంగా జరిగిన పోలీసుల క్రూరత్వంపై పార్లమెంటులో చర్చించాలని, కేవలం పోలీసులనే కాకుండా హోం మంత్రిని కూడా బాధ్యులుగా చేయాలని కోరింది.

# తెరపైకి ఎండ్రిన్ పార్టీ



**హైదరాబాద్,** : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ నిరుద్యోగ యువతను తట్టిలేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి, రాజకీయ హామీల ఉల్లంఘనకు నిరసనగా తెలంగాణ నిరుద్యోగ జేఏసీ, పోలీస్ జేఏసీ నేతలు ఏకమై 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ' పేరుతో కొత్త రాజకీయ వేదికను ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్యల సమగ్ర పరిష్కారమే అజెండాగా రూపుదిద్దుకున్న ఈ నిర్ణయం, ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.ఈ సంచలనాత్మక నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యలే ప్రధాన కారణమని నిరుద్యోగ నాయకులు స్పష్టం చేశారు. "మీరు ఒర్లినా, పొర్లుదండాలు పెట్టినా.. ఎండ్రిన్ తాగి బావిలో దూకినా పోలీస్ ఉద్యోగాలు పెంచడం సాధ్యం కాదు" అంటూ సీఎం చేసిన కామెంట్స్ నిరుద్యోగుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిల్చాయి. దశాబ్దాలుగా ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న యువత ఆవేదనను ఎద్దేవా చేసేలా ఉన్న ఈ వ్యాఖ్యలకు నిరసనగానే, ఆ పదాలనే ప్రత్యర్థులపై వ్యంగ్యాస్త్రంగా మలచి 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ'కి పురుడుపోశారు. ప్రజాస్వామ్యయుతంగా తమ గొంతును చట్టసభలు, రాజకీయ వేదికలపై వినిపించడమే ఈ నూతన వేదిక లక్ష్యమని ప్రతినిధులు వెల్లడించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను కూడా పెట్టారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా పారదర్శకంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిర్దేశిత గడువులోగా నియామక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన యువత కోసం 20 వేల పోలీస్ కానిస్టేబుల్ పోస్టులతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులను నింపాలన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్ -3, గ్రూప్-4 నియామక ప్రక్రియను ఎలాంటి చట్టపరమైన అడ్డంకులు లేకుండా పారదర్శకంగా వేగవంతం చేయాని డిమాండ్ చేశారు.పార్టీ నమోదు ప్రక్రియను వారం రోజుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ వద్ద పూ ర్తి చేస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ ఉద్యమాల పురిటిగడ్డ అయిన ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యాపేటలో భారీ ఆవిర్భావ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విప్లవ పోరాటాల ప్రతీక మారోజు వీరన్న స్థూపం వద్ద తెలంగాణ ఎండ్రిన్ పార్టీ అధికారిక లోగోను ఆవిష్కరించి తొలి బహిరంగ సభ ద్వారా తమ బలాన్ని చాటుకోనున్నారు.ఇక్కడ ప్రధానంగా ప్రస్తావించాల్సిన రాజకీయం మరొకటి ఉంది. జాతీయ స్థాయిలో వెలిసిన కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా పూర్తి మద్దతు పలికారు. యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు 21 ఏళ్లకే చట్టసభల్లోకి అడుగుపెట్టేలా వయోపరిమితిని సడలించాలని కాంగ్రెస్ గళమెత్తి సర్వత్రా ప్రశంసలు అందుకుంది. కానీ, సొంత రాష్ట్రంలో గత 50 రోజులుగా నిరుద్యోగులు రోడ్డెక్కి పోరాడుతున్నా, వారి సమస్యలను పట్టించుకోకపోవడంపై జేఏసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో ప్రజాస్వామ్య హక్కులు మాట్లాడే కాంగ్రెస్, స్థానికంగా నిరుద్యోగుల ఆవేదనను తృణీకరించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శిస్తున్నారుకాక్రోచ్ జనతా పార్టీ బాటలోనే 'తెలంగాణ ఎండ్రిన్ పార్టీ' ఆవిర్భవించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఊహించని పెద్ద రాజకీయ తలనొప్పిగా మారింది. నిరుద్యోగుల తిరుగుబాటు కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, ఎన్నికల క్షేత్రంలో ఓటు బ్యాంకును శాసించే స్థాయికి చేరితే అది అధికార కాంగ్రెస్‌కు సవాలుగా మారడం ఖాయం. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం మొండివైఖరి వీడి నిరుద్యోగుల సమగ్ర డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో ఈ 'ఎండ్రిన్' ఉద్యమ సెగలు రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

# బీజేపీకి పీకే భయం



**పాట్నా,** : ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ కు పేరు ఉంది. కష్ట సమయాలలో వ్యూహాలు రచించి వాటిని అమలు చేసే వ్యక్తిగా ఆయన అందరికీ సుపరిచితుడే. ప్రశాంత్ కిషోర్ ఎన్నికల వ్యూహకర్త ఉద్యోగాన్ని పక్కన పెట్టి.. బీహార్ ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఆయనకు ఒక్క సీట్ కూడా రాలేదు. కనీసం చెప్పుకోదగిన స్థాయిలో ఓట్లు కూడా రాలేదు. దీంతో ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజీ కేవలం కొంత పరిధికి మాత్రమే పరిమితం తేలిపోయిందిప్రశాంత్ కిషోర్ ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలకు పనిచేస్తున్నారు. సైలెంట్ గా వర్క్ మొదలుపెట్టారు. అయితే ప్రశాంత్ కిషోర్ గురించి ఇప్పుడు మరోసారి జాతీయ మీడియాలో చర్చ మొదలైంది.. ముఖ్యంగా బీహార్ రాష్ట్రంలో అధికార భారతీయ జనతా పార్టీకి ప్రశాంత్ కిషోర్ వ్యవహార శైలి పంటి కింద రాయిలాగా మారింది.బీహార్ లోని బంకిపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రస్తుతం ఉపయోగ జరుగుతుంది. ఈ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీకి కంచుకోట లాగా ఉంది. ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన నితిన్ నబీన్ రాజ్యసభకు వెళ్లిపోయారు. ఆయన భారతీయ జనతా పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. దీంతో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక వచ్చింది.ఈ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ పోటీ చేస్తున్నారు. ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలని బలంగా నిర్ణయించుకున్నారు. ప్రచారాన్ని కూడా ముమ్మరంగా మొదలుపెట్టారు. ఈ నియోజకవర్గంలో నిశ్శబ్ద ఓటర్లను ప్రశాంత్ కిషోర్ నమ్ముకున్నారు. యువతను కూడా ఆకర్షిస్తున్నారు. నీట్ పేపర్ లీకేజీ గురించి పదే పదే ప్రస్తావిస్తున్నారు. ప్రజల్లో ఉన్న నిశ్శబ్దమైన ఆగ్రహాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రశాంత్ కిషోర్ గట్టి పట్టుదలతో ఉన్నారు.ఈ ఉప ఎన్నికను భారతీయ జనతా పార్టీ ఏమాత్రం సులభంగా తీసుకోవడం లేదు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ సొంత సెగ్మెంట్ కావడంతో.. బిజెపి ఇక్కడ ఎలాగైనా గెలవాలని భావిస్తుంది. పైగా ఇక్కడ నీరజ్ కుమార్ అనే యువ నాయకుడిని పోటీలో పెట్టింది. కేవలం నితిన్ మాత్రమే కాకుండా బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి.. కీలక నాయకులు రవిశంకర్ ప్రసాద్.. మనోజ్ తివారి.. పవన్ సింగ్.. చిరాగ్ పాశ్వాన్ వంటి వారంతా ఎన్నికల ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. వీరంతా కూడా బిజెపి అభ్యర్థి కోసం గట్టిగా కృషి చేస్తున్నారు.అటు ప్రశాంత్ కిషోర్.. ఇటు నీరజ్ మధ్య భీకరమైన పోటీ ఉన్న నేపథ్యంలో బీహార్లో ప్రధాన ప్రతిపక్షం రాష్ట్రీయ జనతాదళ్ కూడా రంగంలోకి దిగింది. పటిష్టమైన వ్యూహాలను అమలు చేస్తోంది. ఇక్కడ ఆర్జెడి అభ్యర్థిగా రేఖ గుప్త పోటీలో ఉన్నారు. ఆమె ప్రజల సమస్యలను పదే పదే ప్రస్తావిస్తున్నారు. డ్రైనేజీ సమస్య.. రోడ్ల దుస్థితి.. మౌలిక వసతులు లేకపోవడం.. నిరుద్యోగం వంటి సమస్యలను పదేపదే ప్రస్తావిస్తున్నారు. రేఖ తరఫున తేజస్వి యాదవ్ ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ విధానాల మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.ఒకవేళ ప్రశాంత్ కిషోర్ భారతీయ జనతా పార్టీ వైపు ఉండే ఓటర్లను తన వైపు తిప్పుకోగలిగితే.. తమకు ప్రయోజనం లభిస్తుందని ఆర్జెడి భావిస్తోంది. పాట్నాకు దగ్గరగా ఉండే బాంకి పూర్ నియోజకవర్గాన్ని మామూలుగా చూడకూడదు. ఇది ప్రశాంత్ కిషోర్ రాజకీయ అస్థిత్వానికి.. బిజెపి జాతీయ అధ్యక్షుడి పరువుకి.. తేజస్వి యాదవ్ రాజకీయ భవితవ్యానికి సంబంధించింది.. అందువల్లే ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జాతీయస్థాయిని ఆకర్షిస్తోంది.

# భారీగా పెరిగిన బియ్యం ధరలు




**హైదరాబాద్,** : తెలంగాణలో బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో ధరల పెరుగుదల మరింత ఎక్కువగా నమోదవుతోంది. ఈ పరిస్థితికి ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులపై నెలకొన్న ఆందోళనలు ఒక కారణమైతే,.. ప్రైవేటు వ్యాపారులు భారీగా బియ్యాన్ని నిల్వ చేయడం మరో ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం.. మే నుంచి జులై మధ్య దేశవ్యాప్తంగా బియ్యం రిటైల్ ధరలు సగటున 3.33 శాతం పెరిగాయి. అదే కాలంలో తెలంగాణలో మాత్రం 4.65 శాతం పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో బియ్యం సగటు రిటైల్ ధర కిలోకు రూ.52.67గా ఉండగా.. ఇది దేశ సగటుతో పోలిస్తే దాదాపు రూ.10 ఎక్కువ. ప్రముఖ రకాల సన్నబియ్యం ధరలు కిలోకు రూ.54 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు.. ఎల్‌నినో ప్రభావంతో పంటపై ఆందోళనలు నెలకొనడంతో ధరలు పెరిగాయని చెప్పారు. రానున్న నెలల్లో పంట బాగా వస్తే ధరలు మళ్లీ తగ్గే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు.అయితే ధరల పెరుగుదలకు ఎల్‌నినో ఒక్కటే కారణం కాదని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం బాగానే ఉన్నందున సరఫరాలో పెద్ద అంతరాయం లేదన్నారు. అయినప్పటికీ ధరలు పెరగడానికి ప్రైవేటు వ్యాపారుల నిల్వలు కూడా ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పొందించిన పాలసీ పత్రం ప్రకారం.. భౌగోళిక-రాజకీయ అనిశ్చితులు, ఎరువులు-ఇంధన వ్యయాల పెరుగుదల, ఆసియా దేశాల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో బియ్యం ధరలు 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది.పాలసీ పత్రంలో మూడు రకాల పరిస్థితులను ప్రస్తావించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న రోజుల్లో బియ్యం ధరలు అకస్మాత్తుగా ఎగబాకే ప్రమాదం ఉందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం హెచ్చరించింది. ప్రస్తుతానికి మార్కెట్‌లో ధాన్యపు నిల్వలు తగినంతగా ఉన్నప్పటికీ.. భవిష్యత్తులో ఏర్పడే వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బియ్యం వ్యాపారాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని తాజా పాలసీ పత్రంలో స్పష్టం చేశారు. సెంటర్ ఫౌండింగ్ డైరెక్టర్ సమరేందు మొహంతి, పీజేటీఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనం ప్రకారం.. ఆసియాలోని ప్రధాన వరి సాగు ప్రాంతాలపై ఎల్ నినో ప్రభావం పడితే, దిగుమతి చేసుకునే దేశాలు ముందుగానే నిల్వలు పెంచుకోవడానికి మొగ్గు చూపుతాయి.దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా బియ్యం ధరలు యావరేజ్‌గా 30 నుంచి 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని అధ్యయనం అంచనా వేసింది. ఉత్పత్తి స్థిరంగా ఉండి, ప్రభుత్వాలు ఎగుమతి ఆంక్షలు విధించకపోతే, ఆందోళన కొనుగోళ్లు లేకపోతే ధరలు కేవలం 10 నుంచి 20 శాతం వరకు మాత్రమే పెరుగుతాయన్నారు. మధ్యస్థ ఉత్పత్తి నష్టాలు, ఆగ్నేయాసియా దేశాలు ముందు జాగ్రత్త చర్యగా నిల్వలు పెంచుకోవడం వల్ల ధరలు 30 నుంచి 50 శాతం వరకు ఎగిసే అవకాశం ఉందని చెప్పారు. తీవ్రమైన ఉత్పత్తి నష్టాలు, విస్తృతమైన ఎగుమతి నిషేధాలు, పానిక్ బైయింగ్ చోటు చేసుకుంటే మాత్రం గ్లోబల్ మార్కెట్‌లో బియ్యం ధరలు ఇప్పుడున్న ధరలకు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రపంచ బియ్యం మార్కెట్‌ను స్థిరీకరించడంలో భారత్ పాత్ర అత్యంత కీలమని అధ్యయనం స్పష్టం చేసింది. ఉత్పత్తి, ఎగుమతులు, ప్రభుత్వ ఆహార ధాన్యాల నిల్వల్లో భారత్ అగ్రగామిగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. అయితే, దేశీయ అవసరాలరీత్యా భారత్ మళ్లీ ఎగుమతులపై ఆంక్షలు విధిస్తే.. అది అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదలను మరింత వేగవంతం చేస్తుందని హెచ్చరించారు.ఎలాంటి సంక్షోభాలనైనా ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సహకారం, పారదర్శకమైన వాణిజ్య విధానాలు, ఎప్పటికప్పుడు సరైన మార్కెట్ సమాచారం అందుబాటులో ఉండటం చాలా అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే నిత్యవసర ధరలు ఆకాశన్నంటుతున్న తరుణంలో ఇప్పుడు బియ్యం ధరలు కూడా పెరిగితే సామాన్యుల జీవనం కష్టతరమవుతుందని అంటున్నారు. ఇలా అయితే జీవించటం కష్టమేనని అంటున్నారు.పంట ఉత్పత్తి సాధారణంగా ఉండి, భారీ కొనుగోళ్లు జరగకపోతే ధరలు 10-20 శాతం వరకు మాత్రమే పెరగొచ్చని పేర్కొంది. అయితే ప్రస్తుతం ఎక్కువ అవకాశాలు ఉన్న పరిస్థితిలో.. మోస్తరు దిగుబడి తగ్గుదల, నిల్వల పెరుగుదల కారణంగా ధరలు 30-50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ ఎగుమతి ఆంక్షలు, భయంతో భారీ కొనుగోళ్లు జరిగితే ప్రపంచ బియ్యం ధరలు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రానున్న ఖరీఫ్ పంట ఆశించిన స్థాయిలో వస్తే బియ్యం ధరలు క్రమంగా తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు భావిస్తున్నారు. అయితే ఎల్‌నినో ప్రభావం కొనసాగడం, నిల్వలు పెరగడం వంటి అంశాలు కొనసాగితే వినియోగదారులపై ధరల భారం మరింత పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# 21 ఏళ్ల లిమిట్ పై పెరుగుతున్న మద్దతు



**హైదరాబాద్,** : ప్రజాస్వామ్య వ్యవస్థలో వయోపరిమితి అంశం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసేందుకు ప్రస్తుతమున్న కనీస వయోపరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో కొత్త సంచలనాన్ని రేపింది. ఈ అంశంపై తెలంగాణ అసెంబ్లీలో త్వరలోనే ఒక అధికారిక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని ఆయన స్పష్టం చేశారు. నేటి యువతలో ఆలోచనా పరిపక్వత పెరిగిందని, దేశ జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న యువత చట్టసభల్లో తమ వాయిస్‌ను బలంగా వినిపించాల్సిన అవసరం ఉందన్నది రేవంత్ రెడ్డి ప్రధాన వాదన.ఈ ప్రతిపాదనకు పార్టీల సరిహద్దులు దాటి మద్దతు లభించడం విశేషం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, రేవంత్ రెడ్డి ఆలోచనను బహిరంగంగా ఆహ్వానించారు. సోషల్ మీడియా వేదికగా తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉన్న ప్రతి యువకుడికీ రాజ్యాంగం, సమాజంలో మార్పులు, ప్రజాస్వామ్యం, ఎన్నికల వ్యవస్థపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే చైతన్యం ఉన్న 21 ఏళ్ల యువతకు చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశం ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో ఇప్పటికే పలు అభివృద్ధి చెందిన దేశాలు 21 ఏళ్లకే పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తున్న విషయాన్ని కూడా నేతలు గుర్తుచేస్తున్నారు.ప్రస్తుతం ఈ వ్యవహారం కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా జాతీయ రాజకీయాల్లోనూ వేడి పుట్టిస్తోంది. కేంద్రంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ప్రతిపాదనకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. రాహుల్ గాంధీ నాయకత్వంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చే క్రమంలో భాగంగా, త్వరలోనే 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా దీనిపై చర్చించి ఒక ఉమ్మడి నిర్ణయానికి వచ్చే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.79 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన మనం, రాజ్యాంగపరంగా 21 ఏళ్లకు చట్టసభలకు పోటీ చేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదనే ప్రశ్నకు ఇప్పుడు బలం చేకూరుతోంది. అయితే, కేవలం డిజిటల్ చైతన్యం సరిపోతుందా లేదా రాజకీయ పరిణతి అనుభవంతోనే వస్తుందా అనే కోణంలో రాజ్యాంగ నిపుణులు, పార్లమెంటేరియన్లు ఈ అంశాన్ని ఎంతవరకు సీరియస్‌గా తీసుకుంటారో వేచి చూడాలి. ఏది ఏమైనా, 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు వయోపరిమితిని తగ్గించాలనే ఈ డిమాండ్ రాబోయే రోజుల్లో భారత రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# తొట్టెల బుట్టలకు ఫుల్ డిమాండ్



హైదరాబాద్, : బోనాల ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధమైన పండుగలలో ఒకటి. ఈ పండుగలో అమ్మవారికి బోనం సమర్పించడం ఎంతో ముఖ్యమైన ఘట్టం. అయితే, ఈ ఉత్సవాల్లో తొట్టెల సమర్పణ కూడా ప్రత్యేకమైన ప్రాధాన్యతను కలిగి ఉంది. భక్తులు తమ మొక్కులు నెరవేరాలని, కుటుంబ సుఖశాంతులు, ఆయురారోగ్యం కోసం అమ్మవారికి తొట్టెలను సమర్పిస్తారు. ఈ సందర్భంగా, భక్తుల అభిరుచి మరియు మొక్కుల ప్రకారం, తొట్టెల పరిమాణం మారుతుంది. కొందరు చిన్న తొట్టెలను సమర్పిస్తుంటే, మరికొందరు భారీ, ప్రత్యేకంగా తయారు చేసిన తొట్టెలను సమర్పించడం బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. ఈ తొట్టెల తయారీకి సంబంధించిన కళ, కార్వాన్, పురానాపూల్ ప్రాంతాల్లోని కొన్ని కుటుంబాలకు ప్రధాన జీవనాధారంగా మారింది. తాత ముత్తాతల కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయ వృత్తిని నమ్ముకుని నేటికీ అనేక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఈ తొట్టెలను వెదురు, రంగురంగుల కాగితాలు, అలంకరణ సామగ్రితో చేతిపనిగా రూపొందించడం జరుగుతుంది. ప్రతి ఏడాది, భక్తుల నుంచి ఈ తొట్టెలకు భారీ డిమాండ్ ఉంటుంది. ఈ డిమాండ్ కారణంగా, తొట్టెల ధరలు కూడా విభిన్నంగా ఉంటాయి. సాధారణ తొట్టెల ధరలు రూ.500 నుంచి ప్రారంభమవుతుండగా, భారీ బహుళ అంతస్తుల తొట్టెల ధరలు రూ.2 లక్షల వరకు చేరుకుంటున్నాయి. ఈ ధరలు, తయారీకి ఉపయోగించే సామగ్రి, అలంకరణ మరియు పరిమాణం ఆధారంగా మారుతుంటాయి.బోనాల ఉత్సవాల్లో తొట్టెల తయారీకి సంబంధించిన ఈ కళ, కేవలం ఆర్థిక వనరులే కాకుండా, సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఈ సంప్రదాయాన్ని కొనసాగించడానికి, యువతను ప్రోత్సహించడం, ఈ కళను నేర్పించడం అత్యంత అవసరం. ఈ విధంగా, భవిష్యత్తులో కూడా ఈ కళను కొనసాగించడానికి వీలు కల్పించవచ్చు. బోనాల ఉత్సవాలు, తెలంగాణ సంస్కృతిలో ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయని, ఈ ఉత్సవాల్లో తొట్టెల తయారీకి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, మన సంప్రదాయాలను మరింత బలపరిచే అవకాశం ఉంది.ఈ ఉత్సవాల్లో, తొట్టెల తయారీకి సంబంధించిన కుటుంబాలు, తమ కళను ప్రదర్శించడానికి, తమ ఉత్పత్తులను విక్రయించడానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాయి. ఈ సమయంలో, భక్తులు తమ ఇష్టానికి అనుగుణంగా తొట్టెలను ఎంచుకుంటారు. ఈ విధంగా, బోనాల ఉత్సవాలు, కేవలం ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాకుండా, ఆర్థికంగా కూడా కొన్ని కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నాయి. ఈ ఉత్సవాలు, తెలంగాణలోని సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ, ప్రజల మధ్య అనుబంధాన్ని పెంచుతున్నాయి. ఈ ఉత్సవాల ద్వారా, మన సంప్రదాయాలను, కళలను, మరియు సంస్కృతిని పునరుద్ధరించడానికి, ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

# కీ రోల్ లో తమ్మినేని వాణి



**శ్రీకాకుళం** : మాజీ స్పీకర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం కుటుంబం చుట్టూ ప్రస్తుతం చట్టపరమైన ఉచ్చు బిగుస్తోంది. శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బతికున్న వ్యక్తిని చనిపోయినట్లు చూపి, నకిలీ డెత్ సర్టిఫికెట్లు, ఫోర్జరీ వారసత్వ పత్రాలు సృష్టించి రూ.4 కోట్ల విలువైన భూమిని కొట్టేసేందుకు కుట్ర పన్నిన కేసులో తమ్మినేని కుటుంబం ఇరుక్కుపోయింది. ఈ కేసులో హైకోర్టు నుంచి తమ్మినేని సీతారాం, ఆయన భార్య తమ్మినేని వాణిలకు తాత్కాలిక ముందస్తు బెయిల్ లభించినప్పటికీ, కుమారుడు చిరంజీవి నాగ్‌కు మాత్రం బెయిల్ నిరాకరించడంతో సీతారాం తీవ్ర ఇరకాటంలో పడ్డారు. దీనికి తోడు, అమదాలవలస పరిధిలోని ఖాఖీ కాలేజీ వెనుక ఉన్న దళిత కుటుంబం భూమిని ఆక్రమించారంటూ వాణిపై తాజాగా మరొక ఫిర్యాదు పోలీసులకు అందిందిఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో తమ్మినేని సీతారాం కేవలం పేరుకే ప్రజాప్రతినిధిగా, స్పీకర్‌గా ఉండేవారని, అసలు డాన్ పాత్ర పోషించింది మాత్రం ఆయన భార్య తమ్మినేని వాణినే అనే టాక్ బలంగా ఉంది. సీతారాం సంపాదించిన రాజకీయ పదవులు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని వెనుకుండి సెటిల్మెంట్లు, భూ లావాదేవీలు, రాకెట్లు నడిపించడంలో ఆమె ప్రధాన సూత్రధారిగా వ్యవహరించారని ఆరోపణలు వస్తున్నాయి. కొడుకు చిరంజీవి నాగ్ కూడా పూర్తిగా తల్లి ఆదేశాల మేరకే పనిచేస్తూ ఈ అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణల్లో పాత్రదారులుగా మారారనే వ్యాఖ్యలు వినబడుతున్నాయి.వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో ఆముదాలవలసలో జరిగిన పలు అక్రమాలు, దందాలు, భూ ఆక్రమణల వెనుక వాణి ముద్రలు ఉన్నాయనే అంశం ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఏకంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను తన గుప్పిట్లో ఉంచుకుని నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకునే స్థాయికి ఈ దందాలు సాగాయని స్థానిక బాధితులు ఆరోపిస్తున్నారు. ఒక ప్రైవేట్ డిగ్రీ కాలేజీ లెక్చరర్లను సాక్షులుగా పెట్టి, నకిలీ వారసులను సృష్టించి కోట్లాది రూపాయల ఆస్తులను తమ ఖాతాలో వేసుకున్నారనే నిజాలు దర్యాప్తులో వెలుగుచూడటం స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. సీతారాం స్పీకర్ హోదాలో ఉండటంతో బాధితులు ఎవరూ బయటకు వచ్చి మాట్లాడటానికి ధైర్యం చేయలేకపోయేవారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం మారడం, పోలీసు దర్యాప్తు పారదర్శకంగా సాగుతుండటంతో వాణి సృష్టించిన అక్రమాల చిట్టా అంతా బయటపడుతోంది. ప్రజాప్రతినిధిగా ఉన్న భర్త పవర్‌ను దుర్వినియోగం చేస్తూ ఆముదాలవలసను ఏలిన ఈ షాడో లీడర్ నిజస్వరూపం బయటపడటంతో, తమ్మినేని కుటుంబానికి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది.

# మారని ఆ 15 మంది.. మూసధోరణిలోనే తమ్ముళ్లు



**విజయవాడ,** : తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి రాజకీయ వ్యూహాలు ఎల్లప్పుడూ అత్యంత పదునుగా ఉంటాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలోనే ఎమ్మెల్యేల పనితీరు, అవినీతి ఆరోపణలు, నియోజకవర్గాల్లో అసమ్మతి గ్రూపులు వంటి వ్యవహారాల్లో పడి ప్రజలకు దూరమవుతున్న దాదాపు 40 మంది ఎమ్మెల్యేలకు ఆయన గట్టి హెచ్చరికలే జారీ చేశారు. బాబు హెచ్చరికలతో ఆ 40 మందిలో దాదాపు 25 మందికి పైగా వెంటనే అలర్ట్ అయి, తమ తీరు మార్చుకుని దారికి వచ్చారు. అయితే, మిగిలిన ఆ 15 మంది మాత్రం ఇంకా పాత ధోరణినే కొనసాగిస్తూ నాయకత్వానికి మింగుడుపడని సవాలుగా మారారు. కానీ, ఈ 'బ్లాక్ లిస్ట్'లో ఉన్న మిగిలిన 15 మంది ఎమ్మెల్యేల విషయంలో చంద్రబాబు అనుసరిస్తున్న నూతన వ్యూహం ఇప్పుడు ఏపీ రాజకీయంలో ఆసక్తికరంగా మారింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నారని నేరుగా సస్పెండ్ చేస్తే.. సామాజిక వర్గాల కార్డులు లేదా సానుభూతి రాజకీయాలు తెరపైకి వస్తాయి. పైగా నియోజకవర్గాల్లో అనవసరంగా రచ్చ జరుగుతుంది. సరిగ్గా ఈ సమయంలో కాగల కార్యాన్ని గాంధర్వులే తీర్చినట్లు .. టీడీపీ వదిలించుకోవాలని భావిస్తున్న ఆ అసంతృప్త నేతలను ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్‌సీపీ మెల్లగా తమవైపు ఆకర్షించేలా పరిణామాలు జరిగిపోతున్నాయి. ఇక్కడే ఒక పెద్ద పొలిటికల్ సస్పెన్స్ దాగి ఉంది. అసలు ఆ ఎమ్మెల్యేలను వైసీపీనే ఆకర్షిస్తోందా? లేక అధిష్ఠానమే తెలివిగా, వ్యూహాత్మకంగా వారిని ఆ వైపునకు తోలేస్తోందా? అనేది సాధారణ రాజకీయ పరిశీలకులకు కూడా అర్థం కానంత నిశ్శబ్దంగా జరుగుతోంది. నియోజకవర్గాల్లో వారికి ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని ప్రోత్సహించడం, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రాధాన్యత తగ్గించడం, వినతులు పట్టించుకోకపోవడం ద్వారా.. మీకు ఇక్కడ భవిష్యత్తు లేదు అనే స్పష్టమైన సంకేతాన్ని పార్టీ పంపుతోంది. దీంతో దిక్కుతోచని ఆ నేతలు సహజంగానే తమ రాజకీయ ఉనికి కోసం వైసీపీ లేదా ఇతర మార్గాల వైపు చూసే పరిస్థితి ఏర్పడుతోంది. ఒకవేళ ఈ ఎమ్మెల్యేలు స్వయంగా టీడీపీని వీడి వైసీపీ కండువా కప్పుకుంటే, అది చంద్రబాబుకు రెండు రకాలుగా లాభిస్తుంది. మొదటిది.. నియోజకవర్గాల్లో పనిచేయని, ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతల భారం పార్టీపై నుంచి దానంతటదే తొలగిపోతుంది. రెండోది.. రాబోయే ఎన్నికల్లో కొత్త రక్తానికి, కష్టపడే క్యాడర్‌కు టికెట్లు కేటాయించడానికి అధిష్ఠానానికి సంపూర్ణ క్లియరెన్స్ దక్కుతుంది. అనవసర వివాదాలకు తావివ్వకుండా, నేరుగా పోటు పొడవకుండా.. వదిలించుకోవాలనుకున్న వారిని స్వయంగా బయటకు వెళ్లేలా పరిస్థితులు కల్పించడమే చంద్రబాబు మార్క్ రివర్స్ సైకాలజీ అని పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ విశ్లేషిస్తున్నారు. పార్టీ క్రమశిక్షణను కాపాడుకుంటూనే, వ్యర్థాలను బయటకు నెట్టేసే ఈ నిశ్శబ్ద వ్యూహం చాలా మందికి ఇంకా అర్థం కావడం లేదు.

# వ్యూహం మార్చుకుంటున్న వైసీపీ

## ఐ ప్యాక్ స్థానంలో కపిల్ సాహు




**విజయవాడ,** : 2029 అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న విపక్ష వైసీపీ 'సరికొత్త వ్యూహం'తో ముందుకు వస్తుందా? అన్న చర్చ జరుగుతోంది. కూటమిలోని మూడు పార్టీలు మళ్లీ కలిసికట్టుగా పోటీ అంటుండటంతో తమ గెలుపునకు సరైన వ్యూహం అవసరమని వైసీపీ గుర్తించిందని చెబుతున్నారు. దీంతో కొత్త రాజకీయ ఎత్తుగడతో ప్రజల ముందుకు రావాలనే ఆలోచనకు ఆ పార్టీ అధిష్టానం వచ్చిందని చెబుతున్నారు. ప్రధానంగా పార్టీకి ఇప్పటివరకు రాజకీయ వ్యూహాలు అందిస్తున్న 'ఐ-ప్యాక్'ను వదిలించుకోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐ ప్యాక్ స్థానంలో తమిళనాడులోని టీవీకే పార్టీకి వ్యూహకర్తగా పనిచేసిన కపిల్ సాహును వ్యూహకర్తగా నియమించుకోవాలని వైసీపీ భావిస్తోందని చెబుతున్నారు. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ సన్నాహాలు మొదలుపెట్టినట్లేనని అంటున్నారు రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి ఎదుర్కొన్న వైసీపీ మూడేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం అనేక వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇందులో ప్రధానమైనది పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్ర ఒకటి అయితే, రెండోది పార్టీకి సరైన ఎన్నికల వ్యూహాలు అందించే బృందంగా భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సలహాలు, సూచనలతో రికార్డు విజయాన్ని సొంతం చేసుకున్న వైసీపీ.. గత ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ బృందంలోని రిషిరాజ్ సింగ్ వ్యూహాలతో బోల్తా కొట్టింది. అయితే ఈ సారి తమిళనాడులో టీవీకే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కపిల్ సాహు వైపు చూస్తోందని కొద్దిరోజులుగా విస్తృత ప్రచారం జరుగుతోంది.ప్రశాంత్ కిషోర్ బృందానికే చెందిన కపిల్ సాహు ప్రస్తుతం సొంతంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా డిజిటల్ ప్రచారంలో కపిల్ సాహుకు మంచి గుర్తింపు ఉందని చెబుతున్నారు. తమిళనాడులో టీవీకే పార్టీకి రాజకీయ వ్యూహాలు అందించిన కపిల్ సాహు సైలెంట్ గా టార్గెట్ ను కొట్టడమే హాట్ టాపిక్ అవుతోంది. ఎన్నికలకు ముందు ఎటువంటి అంచనాలు లేని టీవీకేని ఏకంగా ప్రభుత్వంలోకి తీసుకురావడానికి కపిల్ సాహు వ్యూహాలు బాగా పనికొచ్చాయని చెబుతున్నారు. రెండు బలమైన ప్రాంతీయ పార్టీలను మట్టి కరిపించి టీవీకేను ఓటర్లకు చేరువ చేయడంలో కపిల్ సాహు సక్సెస్ అయ్యారని అంటున్నారు. ఇదే అంశం వైసీపీని ఆకర్షిస్తోందని అంటున్నారు. కూటమి పార్టీలు కలిసి వుంటే ఓట్లు చీలడం కష్టమనే అభిప్రాయంతో ఉన్న వైసీపీ.. కూటమికి విరుగుడుగా వ్యూహాలు రచించే సరైన స్ట్రాటజిస్టు కోసం అన్వేషిస్తున్న క్రమంలో కపిల్ సాహు పేరు తెరపైకి వచ్చిందని అంటున్నారు. దీంతో ఆయనతో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. కపిల్ సాహుతో ఒప్పందం కుదిరితే రిషిరాజ్ సింగ్ కు చెందిన ఐ-ప్యాక్ స్థానంలో కపిల్ సాహు సెల్ఫ్-ఎంప్లాయిడ్ బృందం తెరపైకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. కాగా, వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడాలా? అన్న ప్రశ్న పార్టీలో విస్తృతంగా వినిపిస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీకి మరమ్మతులు చేయకుండా ఏం చేసినా ఉపయోగం లేదనే వాదన బలంగానే వ్యక్తమవుతోందని చెబుతున్నారు.

# ప్రత్యక్ష ఎన్నికల దిశగా అడుగులు



**విజయవాడ,** : ఆంధ్రప్రదేశ్ రాజకీయం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఓ భారీ మలుపు తిరగబోతోంది. స్థానిక సంస్థల్లో ఏళ్ల తరబడి శాపంగా మారిన క్యాంప్ రాజకీయాలు , బేరసారాలు, బెదిరింపులకు శాశ్వతంగా చరమగీతం పాడేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య సంస్కరణకు రూపకల్పన చేస్తున్నారు. మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా పరిషత్ ( చైర్మన్లు, మండల పరిషత్ అధ్యక్షులను ప్రజలే నేరుగా ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. పరోక్ష ఎన్నికల పేరిట స్థానిక సంస్థల్లో సాగుతున్న ప్రజాస్వామ్య హననాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు భావిస్తున్నారు. పరోక్ష ఎన్నికల విధానంలో గ్రామ, వార్డు స్థాయి ప్రజాప్రతినిధులను ఎన్నుకున్న తర్వాత, వారు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ క్రమంలో అధికార బలం, ఆర్థిక ప్రాబల్యం, పోలీసు వ్యవస్థ దుర్వినియోగం పీక్ స్టేజ్‌కు చేరుకుంటాయి. మెజార్టీ రాని అధికార పార్టీలు కూడా ప్రతిపక్షాల నుంచి గెలిచిన ప్రజాప్రతినిధులను రిసార్టులకు తరలించడం, క్యాంపులు నిర్వహించడం, రకరకాల ఒత్తిళ్లకు గురిచేసి తమవైపు తిప్పుకోవడం ఆనవాయితీగా మారింది. చివరికి ప్రజల తీర్పు ఒకటైతే, పీఠంపై కూర్చునేది మరొకరయ్యే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ అక్రమ సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే ప్రజల చేతికే నేరుగా ఓటు హక్కు ఇవ్వడమే ఏకైక మార్గమని భావిస్తున్నారు. సాధారణంగా ఏ అధికార పార్టీ కూడా ఇటువంటి ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని తీసుకురావడానికి సాహసించదు. ఎందుకంటే, పరోక్ష విధానం ఉంటే వార్డుల్లో సీట్లు తగ్గినా, సర్పంచ్ లేదా కౌన్సిలర్లను లొంగదీసుకుని మున్సిపాలిటీలు, జడ్పీలను కైవసం చేసుకునే వెసులుబాటు అధికారంలో ఉన్న పార్టీకి ఉంటుంది. అయితే, అక్రమ మార్గాల్లో పీఠాలను దక్కించుకునే సంస్కృతి కంటే, పారదర్శకమైన ప్రజా తీర్పుకే ప్రాధాన్యత ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు వ్యూహంగా కనిపిస్తోంది. పరోక్ష ఎన్నికల్లో జరిగే కోట్లాది రూపాయల బేరసారాలకు స్వస్తి పలికితే, స్థానిక సంస్థల్లో జవాబుదారీతనం పెరుగుతుందనేది నమ్మకం.గత చరిత్రను పరిశీలిస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. 1987లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో తొలిసారిగా మున్సిపల్ చైర్మన్లు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులకు నేరుగా ప్రజలే ఓటు వేసే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 2000వ దశకం ప్రారంభంలో చంద్రబాబు హయాంలోనూ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను నేరుగా ఎన్నుకునే పద్ధతి నడిచింది. అయితే, కౌన్సిల్‌లో ఒక పార్టీకి మెజార్టీ ఉండి, మేయర్, చైర్మన్ మరొక పార్టీకి చెందినవారు గెలిస్తే పాలనలో ప్రతిష్టంభన ఏర్పడుతోందనే నెపంతో తర్వాతి ప్రభుత్వాలు మళ్లీ పరోక్ష విధానానికే మొగ్గు చూపాయి.చట్టపరమైన కోణంలో చూస్తే.. భారత రాజ్యాంగంలోని 243అ పంచాయతీలు, 243ఖీ మున్సిపాలిటీలు నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల అధ్యక్షుల ఎన్నికల విధానాన్ని నిర్ణయించే సర్వాధికారాలు రాష్ట్ర శాసనసభలకే ఉన్నాయి. దీనికోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం-1994 , అలాగే ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం-1965 , మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం-1994లకు అసెంబ్లీలో సవరణలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత కూటమికి అసెంబ్లీలో అత్యధిక మెజార్టీ ఉన్నందున, ఈ చట్టసవరణ చేయడం ప్రభుత్వానికి సునాయాసమైన ప్రక్రియే కానుంది. ఈ ప్రత్యక్ష విధానం అమల్లోకి వస్తే రాజకీయ పార్టీలపై, స్థానిక నాయకత్వంపై తీవ్ర ప్రభావం పడనుంది. కేవలం డబ్బు సంచులతో కౌన్సిలర్లను కొనుగోలు చేసే ధనస్వామ్య నాయకులకు కాలం చెల్లి, ప్రజల్లో మంచి గుర్తింపు, ఆమోదయోగ్యత ఉన్న నాయకులకే పార్టీలు బీ-ఫారాలు ఇవ్వాల్సి వస్తుంది. ఒక వేళ కౌన్సిల్‌లో ప్రతిపక్షాల బలం ఎక్కువగా ఉన్నా, ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన మేయర్, చైర్మన్ బడ్జెట్ ఆమోదం, పాలనా నిర్ణయాల్లో అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అధికారంలో ఉండి కూడా పరోక్ష లబ్ధిని వదులుకుని ప్రత్యక్ష ఎన్నికలకు వెళ్లడం అనేది ఒక రాజకీయ తెగువగా అభివర్ణించవచ్చు.

# నిదానంగా సాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ



విజయవాడ, : రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదనే చర్చ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు ముగియడానికి కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ, నమోదవుతున్న స్పందన ఆశించిన స్థాయికి చేరుకోలేదని సమాచారం. దీంతో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ పరిణామాలను ఆసక్తిగా గమనిస్తున్నాయి.అధికారుల సమాచారం ప్రకారం, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నమోదైన పురోగతి 50 శాతం మార్కును దాటలేదని తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఈ శాతం మరింత తక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో ఓటర్ల వివరాల సేకరణ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని చెబుతున్నారు. దీంతో నిర్ణయించిన గడువులోపు పూర్తి స్థాయిలో ప్రక్రియ పూర్తవుతుందా లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.నగర ప్రాంతాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ అక్కడ కూడా ఆశించిన స్థాయిలో స్పందన కనిపించడం లేదని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల సంఘం ఇంటింటికీ అవసరమైన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేసినప్పటికీ, వాటిని పూర్తి వివరాలతో తిరిగి సమర్పించే విషయంలో ఓటర్ల నుంచి స్పందన తక్కువగా ఉందని తెలుస్తోంది. ఈ కారణంగా మొత్తం ప్రక్రియ మందగించినట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు.రాజకీయ పార్టీల దృష్టిలో ఈ ప్రక్రియకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఎందుకంటే ఓటరు జాబితాలో పేర్లు సక్రమంగా నమోదు కావడం ఎన్నికల సమయంలో కీలక అంశంగా మారుతుంది. అందుకే అన్ని పార్టీలు తమ తమ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ఫారాలు సకాలంలో సమర్పించేలా చూడాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే చాలా మంది ఓటర్లకు ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన లేదని తెలుస్తోంది. ఫారాలు ఎలా నింపాలి, ఎవరికి ఇవ్వాలి, ఏ పత్రాలు అవసరం, పాత ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఏం చేయాలి వంటి విషయాల్లో ఇంకా సందిగ్ధత కొనసాగుతోందని సమాచారం. ఈ పరిస్థితిని అధిగమించాలంటే అధికారులు, రాజకీయ పార్టీలు, స్థానిక సిబ్బంది కలిసి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.ప్రత్యేకించి 2002 నాటి ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు, లేనివారు అనుసరించాల్సిన విధానం గురించి కూడా ప్రజలకు స్పష్టత కల్పించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకుని, గడువు ముగిసేలోపు దరఖాస్తులు పూర్తి చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా ఉంటాయని సూచిస్తున్నారు.గడువు ముగిసే వరకు మిగిలిన రోజుల్లో నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంపై అధికారులు దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలను మరింత చురుకుగా రంగంలోకి దించి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నాలు ప్రారంభించే అవకాశం ఉందని భావిస్తున్నారు.మొత్తంగా చూస్తే, ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం. సరైన సమాచారం, అవసరమైన పత్రాలు, సమయానికి దరఖాస్తుల సమర్పణ వంటి అంశాలపై ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉంటేనే ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో విజయవంతమవుతుంది. లేకపోతే తుది ఓటరు జాబితాపై ప్రభావం పడే అవకాశం ఉందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# 13 మంది మంత్రులకే డేంజర్ బెల్స్



**విజయవాడ,** : ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇటీవలే రెండేళ్లు పూర్తి చేసుకుంది. గత ఎన్నికల్లో ఎవ్వరూ ఊహించని విధంగా కేవలం 11 సీట్లకు మాత్రమే పరిమితం అయిన వైఎస్సార్‌సీపీ అసలు ఇప్పట్లో పుంజుకుంటుందా ఆ పార్టీ కేడర్ రోడ్డెక్కుతారా ? అన్న సందేహాలు అందరిలోనూ కలిగాయి. కానీ ఆశ్చర్యంగా రెండేళ్లకే ఆ పార్టీ నాయకత్వం ఇస్తోన్న పిలుపునకు వైసీపీ కేడర్ ఉత్సాహంగా రోడ్లెక్కేస్తున్నారు. వైసీపీ ఇంత త్వరగా కోలుకుని మూడు పార్టీల కూటమి ప్రభుత్వంతో ఢీ అంటే ఢీ అనే పరిస్థితి వస్తుందని ఎవ్వరూ ఊహించి ఉండరు. దీనికి చాలా కారణాలు, తప్పులు కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యేల ఇష్టారాజ్యం అయిపోయింది. ఎమ్మెల్యేలు ఎవ్వరూ ముఖ్యమంత్రి లేదా తమ పార్టీ అధినేతలు చెప్పినట్టు వినే పరిస్థితి లేదు. ఈ విషయంలో పరిస్థితి చేయిదాటిపోయింది. చంద్రబాబు గతానికి భిన్నంగా ఈ సారి తన కేబినెట్లో కొత్త వాళ్లకు అవకాశం ఇచ్చారు. వాళ్లలో ఎక్కువ మంది తొలిసారి అసెంబ్లీకి ఎన్నికైన వారు కూడా ఉన్నారు. వీళ్లు తమ శాఖల పరంగా పట్టు సాధించడంలోనూ , ఇటు పార్టీకి ఉపయోగపడడంలోనూ దారుణంగా విఫలమవుతున్నారు. తెలుగుదేశం నుంచి కేబినెట్ మంత్రులుగా ఉన్న వారిలో ఏకంగా 13 మంది కొత్తవాళ్లే ఉన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇదే కేబినెట్‌తో చంద్రబాబు ఎన్నికలకు వెళితే ఖచ్చితంగా ఇబ్బందులు తప్పవని పార్టీలో సీనియర్ నాయకులు తమ అంతర్గత చర్చల్లో సంభాషించుకుంటున్నారు. శాఖలకు మంత్రులుగా ఎవరు ఉన్నా .. జిల్లాల పరంగా పవర్ ఫుల్ వ్యక్తులు లేకపోతే ఖచ్చితంగా అది ఎన్నికలపై, జిల్లా అభివృద్ధిపై ప్రభావం చూపుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎన్నికలకు మరో మూడేళ్ల టైం కూడా లేదు.. అందుకే డైనమిక్‌గా ఉండేవాళ్లకే కేబినెట్లో చోటు కల్పించాల్సిన అవసరం ఉంది. కేబినెట్లో ఉన్న మంత్రుల్లో ఎక్కువ మంది మంత్రుల పనితీరుపై కూడా చంద్రబాబు, లోకేష్ ఇద్దరూ ఎంతమాత్రం సంతృప్తిగా లేరని అంటున్నారు. దసరాకు కాస్త అటూ ఇటూగా కేబినెట్లో మార్పులు, చేర్పులు ఉండవచ్చని అంటున్నారు. ఫస్ట్ టైం ఛాన్స్ మిస్ అయ్యిన వారికి రెండో విడతలో ఖచ్చితంగా ఛాన్స్ ఇస్తారని అంటున్నారు. తొలిసారి కేబినెట్లో చోటు దక్కించుకున్న వాళ్లలో అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, సుభాష్, సవిత, టి జీ భరత్, బి సి జనార్దన్ రెడ్డి , నిమ్మల రామానాయుడు, గుమ్మడి సంధ్యా రాణి, డోలా బాల వీరాంజనేయ స్వామి ఉండగా.. వీరిలో సగానికి పైగా మంత్రుల పనితీరు అసలు ఏ మాత్రం బాగోలేదంటున్నారు. విచిత్రం ఏంటంటే సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రులుగా ఉన్నచోట కూడా ఆరోపణలు వస్తున్నాయి. రెవెన్యూ, విద్యుత్ శాఖ, ఆర్థికశాఖలపై కూడా ప్రజల్లోనూ, ప్రభుత్వ వర్గాల్లో అంత సంతృప్తి లేదంటున్నారు ఇక అన్నింటికి మించి కూటమి ప్రభుత్వంలో బిల్స్ వైసీపీ నేతలు చెప్పిన వాళ్లకు క్లీయర్ అవుతున్నాయన్నది బయటకు వచ్చేసింది. టీజీ భరత్ వివాద రహితుడే అయినా ఆయన శాఖ ఆయన చేతుల్లో లేదంటున్నారు. రాష్ట్రానికి ఏ పరిశ్రమ, పెట్టుబడి వచ్చినా అది లోకేష్ ఖాతాలోకి వెళ్లిపోతోంది.

# ఉల్లిగడ్డ పొట్టులో ఉన్న లాభాలు..!



ఉల్లిపాయ పొట్టుతో ఎన్నో లాభాలున్నాయి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. ప్రతిరోజూ వంటగదిలో చాలా కూరగాయలు, పండ్ల తొక్కలు, ఇతర వ్యర్థాలు జమ అవుతాయి. చాలామంది వాటిని పనికిరావని భావించి చెత్తబుట్టలో వేస్తారు. కానీ, నిజానికి వాటిలో కూడా అనేక ప్రయోజనాలు దాగి ఉంటాయి. అలాంటివాటిలో ఉల్లిపాయ పొట్టు కూడా ఒకటి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. 1. సహజ ఎరువుగా.. ఉల్లిపాయ తొక్కలను సహజ ఎరువుగా ఉపయోగించవచ్చు. ఇవి మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి. తొక్కలను నీటిలో నానబెట్టి ఆ నీటిని మొక్కలకు పోస్తే ఆకులు పచ్చగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. 2. జుట్టు సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలు జుట్టుకు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఒక గిన్నెలో నీరు తీసుకుని ఉల్లిపాయ తొక్కలను వేసి మరిగించాలి. చల్లారిన తర్వాత ఆ నీటిని జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు మెరిసేలా, బలంగా, మందంగా మారుతుంది. 3. టీగా.. కొంతమందికి మాత్రమే తెలిసిన విషయం ఏమిటంటే.. ఉల్లిపాయ తొక్కలతో టీ కూడా తయారు చేయవచ్చు. ఈ టీ తాగడం వల్ల ఊబకాయం తగ్గడంలో సహాయపడుతుంది. అలాగే అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు, అధిక రక్తపోటు సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో కూడా ఉపయోగపడుతుంది. 4. చర్మ సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మేలు చేస్తాయి. తొక్కలను నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత ఆ నీటిని చర్మానికి అప్లై చేస్తే చర్మం తాజాగా కనిపిస్తుంది. ఉల్లిపాయ తొక్కలను ఇంటి శుభ్రపరచడంలో కూడా ఉపయోగించవచ్చు. తొక్కలను నీటిలో మరిగించి ఆ నీటితో వంటగదిని లేదా ఇంటిని శుభ్రం చేస్తే దుర్వాసనలు తొలగిపోతాయి. దీనిని ప్రతిరోజూ కూడా ఉపయోగించవచ్చు.

# వ్యాయామం చేయకుండానే బరువు తగ్గొచ్చు!

నేటి కాలంలో చక్కెర లేనిదే మన రోజు గడవదు. ఉదయం తాగే టీ, కాఫీ నుంచి రాత్రి తినే స్వీట్ల వరకు ప్రతి దాంట్లోనూ పంచదార ఒక అంతర్భాగమైపోయింది. అయితే, ఈ తీపి పదార్థాలు శరీరానికి చేసే నష్టం అంతా ఇంతా కాదు. అధిక బరువు, టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలు మరియు దంత క్షయానికి చక్కెర ప్రధాన కారణం. మరి కేవలం ఆహారంలో చక్కెరను పక్కన పెడితే ఎంత బరువు తగ్గొచ్చో తెలుసా? బరువు తగ్గాలని కఠినమైన వర్కౌట్లు చేస్తున్నా ఫలితం రావడం లేదా? అయితే మీరు తీసుకునే తీపి పదార్థాలపై ఒక్కసారి కన్నేయండి.

డాక్టర్ సుధీర్ కుమార్ ఒక 40 ఏళ్ల వ్యక్తిని ఉదాహరణగా తీసుకుని ఈ లెక్కలు వివరించారు. కేవలం పైన చెప్పిన ఆహార పదార్థాలను మానేయడం ద్వారా, సదరు వ్యక్తి నెలకు సుమారు 1.5 కిలోల బరువు తగ్గుతారని డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. ఏ విధమైన కొత్త వ్యాయామాలు చేయకుండానే ఏడాదికి సుమారు 18 కిలోల బరువు తగ్గే అవకాశం ఉంటుంది. లిక్విడ్ క్యాలరీల (సాఫ్ట్ డ్రింక్స్, జ్యూస్) వల్ల కడుపు నిండిన అనుభూతి కలగదు. వీటిని చాలా త్వరగా తాగేయొచ్చు, దీనివల్ల మనం తెలియకుండానే ఎక్కువ క్యాలరీలను శరీరానికి ఇస్తాం.

అందుకే ఇవి బరువు పెరగడానికి, డయాబెటిస్ మరియు ఫ్యాటీ లివర్ వ్యాధి రావడానికి ప్రధాన కారణమవుతున్నాయి. బయట దొరికే ఆహార పదార్థాలు కొనేముందు వాటిపై ఉండే న్యూట్రిషన్ లేబుల్స్ చదవండి. సాధ్యమైనంత వరకు సహజమైన పండ్లనే తినండి, రసాలు కాదు. చక్కెరను తగ్గించడం వల్ల శరీరంలో ఎనర్జీ లెవల్స్ కూడా బ్యాలెన్స్‌డ్‌గా ఉంటాయి. చక్కెరను మానేయడం అనేది కేవలం బరువు తగ్గడానికే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఎంతో ముఖ్యం. అయితే ఈ లెక్కలు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. కాబట్టి మీ వయస్సు, ఆరోగ్య స్థితిని బట్టి సరైన డైట్ ప్లాన్ కోసం నిపుణులను సంప్రదించడం మంచిది.



# బొప్పాయి తింటే..!



బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు. కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ

సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు.

కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయిలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి9, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ బి1, విటమిన్ బి3, విటమిన్ బి5, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీర్ణక్రియ, జుట్టు, చర్మానికి మేలు చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో లేదా అల్పాహారం సమయంలో బొప్పాయి పండును తినడం ఉత్తమం. ఇది రోజంతా జీర్ణ వ్యవస్థలో సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అలాగే, బొప్పాయి ప్రేగులను నిర్విషీకరణ చేస్తుంది కాబట్టి, రాత్రిపూట కూడా తినవచ్చు. కానీ భోజనం తర్వాత కనీసం 3 నుంచి 4 గంటల వరకు పండ్లు తినకుండా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే భోజనం చేసిన వెంటనే తినడం వల్ల జీర్ణవ్యవస్థకు అంతరాయం కలుగుతుంది. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌ను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. అల్పాహారంగా బొప్పాయి తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యలను నివారిస్తుంది. బొప్పాయిలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది పేగులను శుభ్రపరుస్తుంది. కడుపును తేలికగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బొప్పాయి విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల శరీరానికి ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో పోరాడటానికి శక్తి లభిస్తుంది. ఇది జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల నుండి రక్షించడంలోనూ సహాయపడుతుంది. బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు.

# మధ్యాహ్నం నిద్రపోతే శరీరంలో ఏం జరుగుతుంది?



చాలా మందికి మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత కాసేపు అలా కనుకు తీయడం అలవాటు. కొందరు దీన్ని సోమరితనంగా భావిస్తే మరికొందరు అలసటను తగ్గించుకునే మార్గంగా చూస్తారు. అయితే మధ్యాహ్నం నిద్ర అందరికీ ఒకేలా పని చేయదని, అది మనం నిద్రపోయే సమయం, వ్యవధిపై ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీకి చెందిన డాక్టర్ అజయ్ కుమార్ విశ్లేషణ ప్రకారం.. మధ్యాహ్నం పూట 20 నుండి 30 నిమిషాల

చిన్న విశ్రాంతి వల్ల పని సామర్థ్యం, ఏకాగ్రత మెరుగుపడతాయి. రాత్రి నిద్ర సరిగ్గా లేని వారికి లేదా శారీరక శ్రమ అధికంగా చేసే వారికి ఈ చిన్న నిద్ర రీఛార్జ్‌లా పనిచేస్తుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచి, మిగిలిన రోజంతా ఉత్సాహంగా గడిపేలా చేస్తుంది. గంట దాటితే ముప్పే: మధ్యాహ్నం నిద్ర ప్రయోజనకరమే అయినప్పటికీ అది గంట దాటితే మాత్రం అనర్థాలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గంట కంటే ఎక్కువ నిద్రపోతే లేచిన తర్వాత తలనొప్పి, బద్ధకం, శరీరం బరువుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి.

# విష్ణు విశాల్ ఆసక్తికర కామెంట్స్....



కోలీవుడ్ హీరో విష్ణు విశాల్ 'గట్టి కుస్తీ-2' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం గతంలో సూపర్ హిట్‌గా నిలిచిన 'గట్ట కుస్తీ' కి సీక్వెల్‌గా రాబోతుంది. ఇప్పటికే షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తి చేసుకున్న ఈ సినిమా , మరికొన్ని గంటల్లో అంటే జులై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. ఈ మూవీ రిలీజ్ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విష్ణు విశాల్, స్టార్ హీరోయిన్ త్రిష వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన సీక్రెట్‌ను బయటపెట్టారు. విష్ణు విశాల్ మాట్లాడుతూ.. తాను ఈ విషయాన్ని ఇంతకు ముందెప్పుడూ ఎక్కడా చెప్పలేదని, ఇది చాలా ప్రత్యేకమైన విషయమని అన్నారు. ప్రస్తుతం హీరోయిన్ త్రిష దగ్గర ఉన్న పెంపుడు కుక్క, తన సొంత కుక్క అయిన 'టెడ్డీ' కూతురేనని విష్ణు విశాల్ నవ్వుతూ వెల్లడించారు. అది 'పూడిల్' జాతికి చెందిన చాలా ఖరీదైన, క్యూట్ కుక్క అని చెప్పారు. తన భార్య జ్వాలా గుత్తా, త్రిష ఇద్దరూ చాలా మంచి స్నేహితులని.. వారిద్దరూ కలిసినప్పుడల్లా తరచుగా కుక్కల గురించే మాట్లాడుకుంటూ ఉంటారని తెలిపారు. అయితే ఆమె కుక్క గురించిన ఈ పర్సనల్ విషయాన్ని తాను ఇలా బయటపెట్టినందుకు త్రిష ఏమీ అనుకోదని ఆశిస్తున్నట్లు విష్ణు విశాల్ సరదాగా చెప్పుకొచ్చారు. నిజానికి హీరోయిన్ త్రిషకు కుక్కలంటే ఎంత ప్రాణమో అందరికీ తెలిసిందే. తన పెంపుడు కుక్కలతో దిగిన ఫొటోలను ఆమె తరచుగా సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటారు. ఇటీవల తన వ్యక్తిగత విషయాలపై నెట్టింట ట్రోల్స్ చేసిన వారికి త్రిష గట్టి కౌంటర్ కూడా ఇచ్చారు.


# 'ఆయా షేర్' ఫస్ట్ వెర్షన్ ఓకే అయ్యింది..



నాని ప్రస్తుతం 'ది ప్యారడైజ్' చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.

ఈ సినిమాలో మమతా బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో కనిపించనుండగా, సుధాకర్ చేరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఈ సినిమా నుంచి 'ఆయా షేర్' అనే పాటను విడుదల చేశారు. ఈ పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని మంచి ఆదరణ పొందింది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. తాజాగా ఆయన ఈ పాట వెనుక ఉన్న కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ.. 'ఆయా షేర్' పాట తొలి వెర్షన్‌నే ఓకే అయిందని తెలిపారు. అయితే, ఆ తర్వాత కొన్ని మార్పులు చేయాల్సి వచ్చిందన్నారు. ఈ పాట కోసం అనిరుధ్ ఎంతో కష్టపడ్డారని చెప్పారు. అలాగే, ఒకరోజు దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తనకు ఫోన్ చేసి, అనిరుధ్ సూచన మేరకు ఇంకొన్ని పదాలు జోడించాలని చెప్పారని తెలిపారు. దానికి అనుగుణంగా పాటలో కొన్ని లిరిక్స్‌ను మార్చినట్లు కాసర్ల శ్యామ్ వెల్లడించారు. ప్రస్తుతం 'ది ప్యారడైజ్' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# గ్లామర్ బొమ్మల్లా కాకుండా గౌరవం ఇచ్చే పాత్రలు రాయండి....




యంగ్ హీరోయిన్ అదితి రావు హైదరీ పెళ్లైన తర్వాత కాస్త సినిమాలను తగ్గించారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో భాగంగా అచీతూచీ అడుగులు వేస్తున్నారు. వరుస సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తున్నప్పటికీ ఆశించినంత స్థాయిలో మెప్పించలేకపోతున్నాయి. అయినప్పటికీ అదితి నిరాశ చెందకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇటీవల 'గాంధీ టాక్స్' మూవీతో ప్రేక్షకులను అలరించారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అదితి ఆసక్తికర కామెంట్లు చేశారు. భారతీయ సినిమాల్లో మహిళల పాత్రలు, వారికి ఇచ్చే ప్రాధాన్యత మెల్లమెల్లగా మారుతోందని అదితి రావ్ అభిప్రాయపడ్డారు.

అయితే ఈ మార్పు దానంతట అదే రాదని.. నటీనటులు, దర్శకులు కలిసి మంచి కథలను సపోర్ట్ చేసినప్పుడే ఇది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కాబట్టి దర్శకులు

తమను నమ్మి, నిజాయితీతో కథలు చెబితే అది ఎప్పటికైనా గొప్పగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. సినిమాలో మహిళా పాత్రలను కేవలం గ్లామర్ కోసమే కాకుండా, వారికంటూ ఒక ప్రత్యేకత, గౌరవం ఉండేలా రాయాలని అదితి రావ్ హైదరి కోరారు.

ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఒక రిస్క్‌గా చూస్తున్నారని ఆమెఅన్నారు. అయితే, మహిళలు లేని జీవితం లేదు కాబట్టి ఆడవాళ్లు లేని కథలు ఎప్పటికీ పూర్తి కావని, అందుకే ఆ రిస్క్ తీసుకోవడంలో తప్పు లేదని అదితి స్పష్టం చేశారు.

# 'పినాక' రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్




కన్నడ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న గోల్డెన్ స్టార్ గణేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మైథలాజికల్ డ్రామా 'పినాక'. ఈ సినిమాతో ప్రముఖ కొరియోగ్రాఫర్ బి ధనంజయ దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. ఇందులో గణేష్ సరసన నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా.. రంగయణ రఘు, శ్రీనివాస మూర్తి కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, టీజర్ అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ మూవీపై అంచనాలు భారీగా ఉన్న తరుణంలో, చిత్రబృందం తాజాగా ఈ మూవీ అఫీషియల్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసింది. నేడు జూలై2న గోల్డెన్ స్టార్ గణేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. ఈ సినిమాను అక్టోబర్ 2న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com